WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
Telangana

హైదరాబాద్
సోమవారం, 10 మార్చి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 68
పేజీలు: 08 | వెల: రూ.2:00



## స్వస్థతకు గురైన భారత ఉపరాష్ట్రపతి!

### హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు

భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధంఖర్ ఆదివారం ఢిల్లీ ఎయిమ్స్‌లో చేరారు. ఛాతీ నొప్పి, అసౌకర్యం కారణంగా ఆయన ఆసుపత్రిలో చేరినట్లు సమాచారం. 73 ఏళ్ల ధంఖర్‌ను ఆదివారం అర్ధరాత్రి 2 గంటల ప్రాంతంలో ఆసుపత్రికి తరలించారు. ధంఖర్‌ను ఎయిమ్స్‌లోని కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ రాజీవ్ నారంగ్ ఆధ్వర్యంలో క్రిటికల్ కేర్ యూనిట్లో

మిగతా 2 లో..



## 11న బీఆర్ఎస్ శాసనసభా పక్ష సమావేశం

### అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్యేలకు దిశా నిర్దేశం

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ఈనెల 11న (మంగళవారం) మధ్యాహ్నం ఒంటి గంటకు బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం జరగనుంది. పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో జరగనున్న సమావేశానికి పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరుకానున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి

మిగతా 2 లో..



# జయహో 'భారత్'

- ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ విజేత భారత్
- మూడోసారి విజేతగా నిలిచిన టీమ్ఇండియా
- ఫైనల్‌లో 4 వికెట్ల తేడాతో ఘన విజయం
- హాఫ్ సెంచరీతో చెలరేగిన రోహిత్..

8 లో

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ చరిత్ర సృష్టించాడు. వరుసగా రెండు ఐసీసీ టైటిళ్లు గెలిచిన తొలి భారత సారథిగా చరిత్రకెక్కాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో టీమిండియాను విజేతగా నిలవడంతో రోహిత్ శర్మ ఈ ఫీట్ సాధించాడు. ఆదివారం జరిగిన ఫైనల్లో టీమిండియా 4 వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌ను చిత్తు చేసింది. ఈ గెలుపుతో మూడో ఛాంపియన్స్ ట్రోఫీని టీమిండియా కైవసం చేసుకుంది. టీమిండియా కెప్టెన్‌గా గతేడాది టీ20 ప్రపంచకప్ 2024 అందించిన రోహిత్ శర్మ.. 9 నెలల వ్యవధిలోనే ఛాంపియన్స్ ట్రోఫీలో విజేతగా నిలబెట్టాడు. భారత క్రికెట్ చరిత్రలో ఇప్పటి వరకు ఏ కెప్టెన్ వరుసగా రెండు ఐసీసీ టైటిళ్లు అందించలేదు. దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ 2007 టీ20 ప్రపంచకప్‌తో పాటు 2011 వన్డే ప్రపంచకప్, 2013 ఛాంపియన్స్ ట్రోఫీ అందించాడు.

# సిరియాలో ప్రతీకారదాడులు..
## 1,000 మంది మృతి!

సిరియాలో తిరుగుబాటుదళాలు గత ఏడాది డిసెంబరులో రాజధాని డమాస్కస్‌ను ఆక్రమించడంతో ఆ దేశ అధ్యక్షుడు బషర్-అల్-అసద్ దేశాన్ని విడిచివెళ్లిన విషయం తెలిసిందే. అప్పటినుంచి అసద్ మద్దతుదారులు, భద్రతా దళాలకు మధ్య హింస జరుగుతోంది.ఇప్పుడు ఇది మరింత ఉద్ధృతమైంది. రెండు రోజుల్లో 1,000 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. అసద్ మద్దతుదారులు అధికంగా లటాకియాతో పాటు టార్టస్, జాబ్లేలో ఉంటారు. ఆయా నగరాల్లో కాల్పులు జరిగాయి. అసద్ తెగకు సంబంధించిన అలావైట్లు ఆ ప్రాంతాల్లో అధికంగా ఉంటారు.వారే ఈ దాడుల్లో పాల్గొన్నట్లు సిరియా భద్రతా సిబ్బంది అంటున్నారు.



# ఎమ్మెల్సీగా విజయశాంతి

## అభ్యర్థులను ఖరారు చేసిన కాంగ్రెస్

తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేసింది. ఒక స్థానాన్ని సీపీఐకి కేటాయించింది. కాంగ్రెస్ తరఫున ఎమ్మెల్సీ అభ్యర్థులుగా విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్‌కు అవకాశం ఇచ్చారు. విజయశాంతి చాలా సైలెంట్‌గా తన పేరు లిస్ట్‌లో చేర్చుకునేలా చేశారు. ఈ మధ్యే ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను కలిసిన విజయశాంతి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ సీటు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ కోసం చేసిన త్యాగాలు గురించి చెప్పుకొచ్చారు. ఎన్నికలకు ముందు విజయశాంతి కాంగ్రెస్ పార్టీలో చేరినా ఇప్పటి వరకు తనను పట్టించుకోవడం లేదని ఆమె ఫీల్ అవుతున్నారు. అసెంబ్లీలో కానీ పార్లమెంట్ ఎన్నికల్లో కానీ టికెట్ ఇవ్వలేదు. ఆమెను ప్రచార కార్యక్రమాల్లో కూడా పాల్గోనివ్వలేదు. కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన తర్వాత కూడా ఆమె యాక్టివ్‌గా లేకుండా పోయారు. ఆమె ఫేడవుట్ అయ్యారని అంతా అనుకున్నారు. సోషల్ మీడియాలో అప్పుడప్పుడూ హాట్ కామెంట్స్ చేస్తూ

మిగతా 2 లో..



# ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో మృతదేహం గుర్తింపు

## టన్నెల్ లో కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్‌లో అధికారులు బిగ్ అప్‌డేట్ ఇచ్చారు. కెడావర్ డాగ్స్ గుర్తించిన స్పాట్‌లో తవ్వకాలు చేసిన రెస్క్యూ సిబ్బందికి మానవ అవశేషాలు కనిపించాయి. దీంతో అక్కడ మరింత లోతుగా తవ్వేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే రెస్క్యూ ఆపరేషన్‌కు టీబీఎం మెషిన్ విడిభాగాలు అడ్డంకిగా మారాయి. వాటిని తొలగించి మరింత లోతుకు వెళ్లేందుకు యత్నిస్తున్నారు. ఫిబ్రవరి 22న నాగర్‌కర్నూల్ జిల్లాలోని దోమలపెంట వద్ద ఉన్న ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలింది. అప్పటి నుంచి 8మంది కార్మికుల కోసం రాత్రి పగలు రెస్క్యూటీం శ్రమిస్తున్నారు. పదిహేను రోజుల నుంచి

మిగతా 2 లో..




## బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు



తెలంగాణలో రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో రాష్ట్రంలో రాజకీయాలు ఉత్కంఠంగా మారాయి. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి గురించి పెద్ద చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ పేరు ఖరారైంది. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. సోమవారం (మార్చి 10)న ఉదయం దాసోజు శ్రవణ్ నామినేషన్ వేయనున్నారు. నామినేషన్ ప్రక్రియను దగ్గరనుంచి పర్యవేక్షించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఆదేశించినట్టు సమాచారం.

## నేడు గ్రూప్-1 ఫలితాలు

### 'గ్రూప్-1' అభ్యర్థులకు అలర్ట్ మార్కుల ప్రకటన తర్వాతే ఎంపిక జాబితా!



రాష్ట్రంలో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి నిర్వహించిన రాతపరీక్షల్లో అభ్యర్థులు పొందిన మార్కుల వివరాలను పబ్లిక్ సర్వీస్ కమిషన్ నేడు వెల్లడించనుంది. మొదట అభ్యర్థుల మార్కులను ప్రకటించిన తర్వాత.. అభ్యంతరాలున్న వారి నుంచి రీకౌంటింగ్ కోసం ఆప్షన్లు స్వీకరించనుంది. ఈ ప్రక్రియ ముగిశాక 1:2 నిష్పత్తిలో అభ్యర్థుల

మిగతా 2 లో..

## త్యాగంలో పద్మశాలీలు ముందుంటారు

**కొండా లక్ష్మణ్ బాపూజీనే ఇందుకు నిదర్శనం**

- మీ కుటుంబ సభ్యుడిలా మిమ్మల్ని ఆదుకుంటా
- మీ ఆత్మగౌరవాన్ని నిలబెడతా
- అఖిల భారత పద్మశాలి మహాసభలో సీఎం రేవంత్



ఆత్మగౌరవంలోనే కాదు త్యాగంలోనూ పద్మశాలీలు ముందుంటారని.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన పదవిని త్యాగం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీనే ఇందుకు నిదర్శనం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన అఖిల భారత పద్మశాలి మహాసభలో సీఎం రేవంత్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం పురుడుపోసుకునేందుకు తన సొంత ఇంటినే వేదిక చేసిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. అలాంటి వ్యక్తి మరణిస్తే గత ప్రభుత్వం నివాళులు అర్పించని సంఘటనను పద్మశాలి సమాజం మరిచిపోలేదన్నారు.రేవంత్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ముందున్న మరో వ్యక్తి టైగర్ ఆలే నరేంద్ర అని, ఆయనను కాంగ్రెస్ పార్టీ కేంద్ర మంత్రిని చేస్తే.. కేసీఆర్ ఆయనను ఖతం చేశారని ఆరోపించారు. పద్మశాలి సోదరులకు న్యాయం చేయడమే తమ ప్రభుత్వ విధానం అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ఏర్పాటు చేసుకొని దానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నాం అని తెలిపారు. ఆసిఫాబాద్ మెడికల్ కాలేజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెడతామని హామీ ఇచ్చారు.'మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇచ్చే రూ.600 కోట్ల విలువైన కోటి 30 లక్షల చీరల ఆర్డర్ ను నేతన్నలకు ఇచ్చి చేనేతను ఆదుకుంటున్నాం. మీరు అడిగింది ఇవ్వడమే నా కర్తవ్యం. నన్ను ఆశీర్వదించిన ఈ సమాజానికి సేవ చేయడమే తప్ప నాకు మరో ఆలోచన



# సంపాదకీయం

## లింగ వివక్షకు దూరంగా మహిళ

1975వ సంవత్సరం నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐక్యరాజ్య సమితి అధికారికంగా నిర్వహించటం ప్రారంభించింది. అంతేకాదు, ప్రతి ఏటా ఏదో ఒక ఇతివృత్తం అంటే థీమ్‌తో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. అంతర్జాతీయ మహిళా సమానత్వం 2025 థీమ్‌గా నిర్ణయించారు. అంటే లింగ వివక్ష లేకుండా ముందుకు సాగడం అన్నది ఈయేటి సంకల్పంగా ప్రకటించారు... స్త్రీలు సాధికారత పొందాలంటే వారి ఆకాంక్షలకు సమాజం ఆమోదం తెలపాల్సిందే. ఒక స్త్రీ అంటప్రెన్యూర్ కావాలనుకున్నా, పెద్ద పెద్ద సంస్థల్లో నాయకత్వ స్థానానికి ఎదగాలనుకున్నా, కాన్పు సమయంలో బ్రేక్ తీసుకుని నాలుగైదేళ్ల తర్వాత తిరిగి తన ఉద్యోగం చేయాలని అనుకున్నా, పెళ్లి తర్వాత పై చదువులకు వెళ్లాలను కున్నా, గృహిణిగా ఉంటూ ఇంటిపట్టునే ఏదైనా పనిచేసి సంపాదించాల నుకున్నా వారికి అడ్డుగా నిలవకపోవడమే చేయవలసింది. ఒక అధ్యయనం ప్రకారం స్త్రీలు తమ సంపాదనలో 90 శాతం కుటుంబం కోసం ఖర్చు పెడతారు. పురుషులు నలభై,యాభై శాతం ఖర్చు పెడతారు. స్త్రీలు సాధికారత పొందడం అంటే తాము ఏం చేసినా పడి ఉంటుందనే భావన నుంచి పురుషులను బయట పడేయడం అని అర్థం చేసుకోవాలి.అభివృద్ధి విధాన రూపకల్పనకు సంబంధించి నిర్ణయం తీసుకునే ప్రక్రియలో మహిళలను ఆర్థికంగా భాగస్వాములుగా ఎలా చేయవచ్చో థీమ్ హైలైట్ చేస్తుంది. భవిష్యత్ వైపు అడుగులు వేయాలంటే మహిళలను ముందుకు తీసుకుని వెళ్లడంతో పాటు, లింగవివక్ష లేకుండా చేయాలి. యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా ....అన్న ఆర్యోక్తిని మననం చేసుకోవడం నిరంతరంగా సాగాలి. ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు పూజలందు కొంటారు. ఎక్కడ స్త్రీలు గౌరవించబడరో అక్కడ ఎంత గొప్ప సత్కార్యాలైననూ ఫలించవు అని మన సంస్కృతి తెలుపుతుంది. ఎక్కడ స్త్రీలు గౌరవింపబడతారో, ఎక్కడ స్త్రీలను దేవతగా భావించి పూజి స్తారో, అక్కడ సర్వసంపదలూ ఉండడమే కాక రథ, గజ, తురగ పదాదులతో కూడిన లక్ష్మి దేవి అచంచలయై నిలబడుతుంది. విప్లవాత్మక మార్పుల కోసం అడుగు వేయాలని తెలిపింది. మహిళల పురోగతిని నిరోధించే సాంస్కృతిక, చారిత్రక, సామాజిక–ఆర్థిక అవరోధాల అడ్డును తొలగించాలనేది ఈ థీమ్ ముఖ్య ఉద్దేశ్యం.స్త్రీలు సాధికారత, ఆర్థిక స్వావలంబన పొందాలంటే ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలి. ముఖ్యంగా దిగువ, మధ్యతరగతి స్త్రీలకు ఆర్థిక అక్షరాస్యతను కలిగించాలి. వ్యక్తిగత ఖర్చులు, కుటుంబ బడ్జెట్, పొదుపు, ఆదాయం తెచ్చే పెట్టుబడి... వీటి గురించి అవగాహన ఉండాలి. 'మీ జీవితం మీ చేతుల్లో ఉండాలంటే' మీ దగ్గర ఎంత డబ్బు ఉండాలి... అందుకు ఏమి చేయాలో తెలుసుకోవాలి. సొంత ఆస్తి, స్వీయపేరు మీద పాలసీలు, ఫిక్స్‌డ్ డిపాజిట్‌లు, షేర్లు, ఎమర్జన్సీ ఫండ్ కలిగి ఉండటం, డిజిటల్ పరిజ్ఞానం పొంది ఉండటం? అంటే ఆర్థిక లావాదేవీలు ఫోన్‌మీద, కంప్యూటర్ మీద చేయగలిగి వేగంగా పనులు నిర్వర్తించ గలగడం. కుటుంబ సౌభాగ్యమే దేశ సౌభాగ్యం అనుకుంటే కుటుంబంలో కీలకమైన వాటాదారైన స్త్రీ ఎంత ఆర్థిక సమృద్ధితో ఉంటే దేశ సమృద్ధి అంతగా పెరుగుతుంది. ఉమెన్స్ డే సందేశం అదే. స్త్రీలు సాధికారత ఎప్పుడు పొందుతారంటే ఆర్థికంగా వారు స్వేచ్ఛ పొందినప్పుడు. స్త్రీలకు సామాజికంగా, కుటుంబ పరంగా హక్కులు ఉంటాయి. అయితే ఆ హక్కులను దక్కించు కోవాలంటే వారికి ఆర్థిక ఆత్మవిశ్వాసం ఉండాలి.'ఎవరో ఒక అయ్య చేతిలో పెట్టడానికి' అనుకునే తల్లిదండ్రులు, భర్త సంపాదన వల్ల మాత్రమే ఆమె బతకాలనుకునే తల్లిదండ్రులు ఆమె చదువును నిర్లక్ష్యం చేయడం గ్రామీణ భారతంలో నేటికీ జరుగుతూనే ఉంది. ఆడపిల్లకు ఆస్తిపాస్తులు ఇచ్చినా చదువు వల్ల వచ్చే, ఆమెకై ఎంచుకునే ఉపాధి నుంచి వచ్చే సంపాదన కలిగించే ఆత్మవిశ్వాసం వేరు. స్త్రీలను 'అదుపులో ఉంచడం' అంటే వారిని ఆర్థిక వనరుల నుంచి దూరంగా పెట్టడమే. కుటుంబపరంగా, సామాజికంగా తన జీవితం ఏ విధంగా గడవాలని స్త్రీ ఆశిస్తుందో ఆ నిర్ణయాన్ని వెల్లడించే శక్తి ఆర్థిక స్వావలంబన వల్ల కలుగుతుంది.

# త్యాగంలో పద్మశాలీలు ముందుంటారు

మొదటిపేజీ తరువాయి..

కులాలు 21 శాతం అయితే%%% నేను చేసిన లెక్కలో ఉన్నతకులాలు 15.28 శాతం మాత్రమే. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా మొగ్గలోనే తుంచేయాలనే కుట్ర జరుగుతోంది' అని అన్నారు. ఈ కుట్రలను బీసీ సమాజం తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.ఇతర రాష్ట్రాల ఎన్నికలలోనూ ఇక్కడి పద్మశాలీలు కీలకంగా వ్యవహరిస్తున్నారని సీఎం అన్నారు. కోటి రూపాయలతో షోలాపూర్‌లో పద్మశాలీ ఆత్మగౌరవాన్ని నిలిపేలా మార్కండేయ భవనం నిర్మించేందుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఆర్థిక, రాజకీయంగా, ఉపాధి, ఉద్యోగ పరంగా ఈ ప్రభుత్వం పద్మశాలీలకు అండగా ఉంటుందన్నారు. మీ ఆత్మగౌరవాన్ని నిలబెట్టి మీ సోదరుడిగా అండగా ఉంటానని ఈ వేదికగా హామీ ఇస్తున్నానని అన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కత్తి ప్రధాని మోదీ మెడకు చుట్టుకుంటుందని బీజేపీ నేతల భయపడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తప్పు ఎక్కడ జరిగిందో నిరూపించమంటే ఎవరూ ముందుకు రావట్లేదని అసహనం వ్యక్తం చేశారు. కులగణన నచ్చనివారు సర్వేపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. 1939లో జరిగిన కులగణన ఇప్పటివరకు మళ్లీ జరగలేదన్నారు. మండల్ కమిషన్ వేసి బీసీలకు రిజర్వేషన్లు పెంచింది కాంగ్రెస్ ప్రభుత్వం అని పేర్కొన్నారు. భారత్ జోడో యాత్రలో బలహీన వర్గాల కష్టాలను రాహుల్ గాంధీ చూశారని తెలిపారు.కులగణన చేసి జనాభా దామాషాలో బీసీలకు న్యాయం చేయాలనేది రాహుల్ గాంధీ ఆశయమని చెప్పారు. లక్ష మంది ఎన్యుమరేటర్లను నియమించి పకడ్బందీగా కులగణన నిర్వహించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. సోలాపూర్‌లో మార్కండేయ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ రూ.కోటి ఇస్తోందని, అలాగే పద్మశాలి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం హామీ ఇచ్చారు. రైతన్నలకు ఇస్తున్న ప్రాధాన్యతను నేతన్నలకు కూడా ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తనను ఆశీర్వదించిన కుటుంబాలకు ఏదైనా చేయాలనే తపనతో ఉన్నానన్నారు. తనను గుండెల్లో పెట్టుకుంటున్న మీ రుణం తీర్చుకుంటానని సీఎం మాటిచ్చారు. నేతన్నలకు ప్రభుత్వ ఆర్డర్లను రద్దు చేసిన అప్రతిష్ట ఉండొద్దని భావించానన్నారు. మహిళా సంఘాల్లోని వారికి రెండు చీరలు ఇవ్వాలని నిర్ణయించామని వెల్లడించారు. 1.30 కోట్ల చీరలు నేసే ఆర్డర్లను రాష్ట్ర నేతన్నలకు ఇస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.



## మణిపూర్‌లో మళ్లీ హింస

మొదటిపేజీ తరువాయి..

వచ్చి వాటిని అడ్డుకున్నారు. ఫ్రీ మూమెంట్‌కు వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. అంతర్ జిల్లా బస్సు సర్వీసులు ప్రారంభమైన వెంటనే గామ్గిఫై ప్రాంతంలో ఒక గుంపు వెళ్తున్న బస్సుపై రాళ్లు రువ్వారు. దీనికి ప్రతిస్పందనగా భద్రతా దళాలు జనసమూహాన్ని చెదరగొట్టడానికి టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించాయి. లాఠీఛార్జ్ చేశాయి. వార్తా సంస్థ పిటిఐ నివేదిక ప్రకారం భద్రతా దళాలు భారీ ఆపరేషన్ చేపట్టి నిరసనకారుల నుంచి 114 ఆయుధాలు, ఐఇడి గ్రెనేడ్లు, వెపన్స్ స్వాధీనం చేసుకున్నాయి. అదే సమయంలో, రాష్ట్రంలో జరిగిన వేర్వేరు దాడుల్లో నిషేధిత సంస్థలకు చెందిన ఏడుగురు సభ్యులను అరెస్టు చేశారు.మణిపూర్ పరిస్థితిపై మార్చి 1న, హోంమంత్రి అమిత్ షా హోంమంత్రిత్వ శాఖలో సమీక్షా సమావేశం నిర్వహించారు. మార్చి 8 నుంచి మణిపూర్‌లోని అన్ని రోడ్లపై రాకపోకలు జరిగేలా చూడాలని హోంమంత్రి ఆదేశించారు. రోడ్లను దిగ్బంధించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉదయం 10 గంటల ప్రాంతంలో చురచంద్‌పూర్ జిల్లాలకు వెళ్లాల్సిన బస్సులు ఇంఫాల్ నుంచి ప్రయాణికులు లేకుండా బయల్దేరాయని, వాటితో పాటు కేంద్ర బలగాల పెద్ద కాన్వాయ్ వెళ్లిందని అధికారులు తెలిపారు.చురచంద్‌పూర్ వెళ్తున్న బస్సు బిష్ణుపూర్ జిల్లా మీదుగా ఎటువంటి ప్రమాదం జరగకుండా సురక్షితంగా కాంగ్వాయి చేరుకుంది. ఇంఫాల్–దిమాపూర్ హైవేలో, నిరసనకారులు టైర్లు తగలబెట్టి, రాష్ట్ర ప్రభుత్వ వాహనాల రాకపోకలను అడ్డుకునేందుకు రోడ్లపై గుమిగూడారు. ఇలా ఎక్కడికక్కడ గుమ్మిగూడిన జనాలను తప్పిస్తూ బస్‌లు నడిపే ప్రయత్నం అధికారులు చేశారు. ఈ క్రమంలో నిరసనకారుడు మృతి చెందగా పాతిక మంది గాయపడ్డారు.

## స్వస్థతకు గురైన భారత ఉపరాష్ట్రపతి!

మొదటిపేజీ తరువాయి..

చికిత్స అందిస్తున్నారు. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, పరిశీలనలో ఉన్నారని, వైద్యుల బృందం ఆయన ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తోందని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి.ఉపరాష్ట్రపతి ఆస్పత్రిలో చేరడంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ ఆయన ఆరోగ్యంపై ఆరా తీస్తున్నారు. వెంటనే అవసరమైన సేవలు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. గతంలో భారతీయ జనతా పార్టీ నాయకుడిగా ఉన్న జగదీప్ ధంఖర్, 2022 ఆగస్టు 11న భారత ఉప రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థి మార్గరెట్ అల్వాను ఓడించి, ఆయన ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టారు.

## 11న బీఆర్ఎస్ శాసనసభా పక్ష సమావేశం

మొదటిపేజీ తరువాయి..

తర్వాత కేసీఆర్ అసెంబ్లీకి హాజరుకాలేదు. గత బడ్జెట్ ప్రవేశ పెట్టిన రోజు అసెంబ్లీకి హాజరై ఆ తర్వాత మళ్లీ అడుగుపెట్టలేదు. ఈ నెల 12 నుంచి జరగనున్న బడ్జెట్ సమావేశాలకు మాత్రం హాజరుకావాలని కేసీఆర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పార్టీ నేతలకు తెలియజేసినట్లు సమాచారం. పార్టీ శాసనసభ పక్ష సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్లు ప్రకటన రావడంతో కేసీఆర్ అసెంబ్లీకి రావడం ఖాయమైనట్లేనని తెలుస్తోంది. ఒకవేళ కేసీఆర్ బడ్జెట్ సమావేశాలకు హాజరు కాకపోతే ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ లోనే శాసనసభా పక్ష సమావేశం జరిగేదని పార్టీ నేతలు చెబుతున్నారు. బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనేందుకే కేసీఆర్ హైదరాబాద్ వస్తున్నారని.. అందుకే ఇక్కడే పార్టీ ఎమ్మెల్యేల సమావేశం ఏర్పాటు చేసినట్లు చెబుతున్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్యేలకు కేసీఆర్ దిశా నిర్దేశం చేయనున్నారని, ప్రజా సమస్యలపై అసెంబ్లీలో కాంగ్రెస్ సర్కార్‌ను ఎండగడుతారని చర్చ సాగుతోంది.12వ తేదీ నుంచి మొదల్యే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 27 వరకు జరిగే అవకాశం ఉంది. బుధవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాగానే గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. మరుసటి రోజు రెండు సభల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదం తెలుపుతారు. కానీ, బడ్జెట్ ఏ రోజు ప్రవేశ పెడుతారు, పద్దులపై ఎన్ని రోజులు చర్చిస్తారు అనే అంశాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు

మొదటిపేజీ తరువాయి..

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఆదేశించినట్టు సమాచారం. పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఇప్పటికే ఆయన పేరును పరిశీలనలోకి తీసుకున్నారు. మార్చి 10న (సోమవారం) ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగియనుంది. అందుకే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని కేసీఆర్ ఖరారు చేశారు.

ముందు నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, బీసీ కోటాలో జోగు రామన్న, బూడిద బిక్షమయ్య గౌడ్ రేసులో ఉన్నారు. అయితే, దాసోజు శ్రవణ్ వైపే కేసీఆర్ మొగ్గు చూపారు.

## నేడు గ్రూప్-1 ఫలితాలు

మొదటిపేజీ తరువాయి..

జాబితాను కమిషన్ వెల్లడించనుంది. గ్రూప్–1 ఆరు పేపర్లలో సాధించిన మార్కులను కలిపి మెరిట్ జాబితాతో పాటు సబ్జెక్టుల వారీగా సాధించినవి అభ్యర్థుల వ్యక్తిగత లాగిన్‌లో పొందుపరనుంది. అభ్యర్థుల మార్కుల లెక్కింపుపై సందేహాలుంటే అభ్యర్థులు 15 రోజుల్లోగా ఒక్కోపేపర్‌కు రూ.1000 చెల్లించి రీకౌంటింగ్‌కు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఇలా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, ఆయా పేపర్లలో మార్కులను మరోసారి గణిస్తారు. లెక్కింపులో పొరపాట్లు ఉంటే సరిచేసిన తర్వాత మెరిట్ ఆధారంగా 1:2 నిష్పత్తిలో ధ్రువీకరణ పత్రాల పరిశీలన జాబితాను టీజీపీఎస్సీ వెల్లడించనుంది. కాగా గ్రూప్–1 ప్రధాన పరీక్షలకు 21,093 మంది అభ్యర్థులు హాజరుకాగా, ఒక్కో పోస్టుకు దాదాపు 38 మంది పోటీపడుతున్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలో 563 గ్రూప్–1 పోస్టుల భర్తీకి టీజీపీఎస్సీ 2024 ఫిబ్రవరి 19న నోటిఫికేషన్ విడుదల చేయగా.. మొత్తం 4,03,645 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరికి జూన్ 9న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించారు. ప్రిలిమ్స్ పరీక్ష నుంచి మెయిన్స్ పరీక్షలకు 1:50 నిష్పత్తిలో మొత్తం 31,382 మంది అభ్యర్థులను టీజీపీఎస్సీ ఎంపిక చేసింది. అయితే వీరితోపాటు హైకోర్టు అనుమతి పొందిన వారితో కలిపి మొత్తం 31,403 మంది మెయిన్స్ పరీక్షలకు హాజరయ్యారు. ఇక మెయిన్స్ పరీక్షలకు సంబంధించి మొత్తం 7 పేపర్లు రాసిన అభ్యర్థులు 21,093 మంది ఉన్నారు. వీరి జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. ఒక్కో పేపరును రెండుసార్లు మూల్యాంకనం చేశారు. ఒక అభ్యర్థి జవాబుపత్రం తొలిదశ మూల్యాంకనం తర్వాత వచ్చిన మార్కులకు.. రెండోదశ మూల్యాంకనంలో వచ్చిన మార్కులకు పెద్దగా వ్యత్యాసం లేకుండా ఉండేందుకు అధికారులు జాగ్రత్తలు తీసుకున్నారు. ఆ తర్వాత అభ్యర్థులు సాధించిన మార్కుల ఆధారంగా 1:2 నిష్పత్తిలో మెరిట్ జాబితాను రూపొందించనున్నారు. గ్రూప్–1 ఫలితాలను మార్చి 10న విడుదల చేస్తుండగా.. మార్చి 11న గ్రూప్–2 ఫలితాలను, మార్చి 14న గ్రూప్–3 ఫలితాలను కమిషన్ విడుదల చేయనున్నారు. అదేవిధంగా మార్చి 17న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ పోస్టుల ఫలితాలను, మార్చి 19న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ ఫలితాలను వెల్లడించనున్నట్లు టీజీపీఎస్సీ స్పష్టంచేసింది.తెలంగాణలో నిర్వహించిన గ్రూప్ 2 ఫలితాలను విడుదల చేసేందుకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ కసరత్తు చేస్తోంది. 783 ఉద్యోగాల భర్తీ కోసం గతేడాది నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పరీక్షల కోసం ఎగ్జామ్‌ను డిసెంబ్ 15, 16 తేదీల్లో నిర్వహించింది. ఆ ఫలితాలను త్వరలోనే విడుదల చేయడానికి ప్రక్రియను వేగవంతం చేసింది. రాష్ట్రంలో 783 గ్రూప్–2 ఉద్యోగాల కోసం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో ఉద్యోగాల కోసం 551,855 మంది అభ్యర్థులు రిజిస్టర్ అయ్యారు. వీరిలో 2,50,000 మంది కంటే ఎక్కువ మంది పరీక్ష రాశారు. 33 జిల్లాల్లో 1,368 పరీక్ష కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో రెండు రోజుల పాటు పరీక్షలు నిర్వహించింది టీజీపీఎస్సీ. రెండు రోజుల పాటు నాలుగు పేపర్లు రాశారు అభ్యర్థులు. ఒక్కో పేపర్ 150 మార్కులు కలిగి ఉంది. 150 క్వశ్చన్స్ కూడా ఆబ్జెక్టివ్ విధానంలోనే ఇచ్చారు.

## ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లో మృతదేహం గుర్తింపు

మొదటిపేజీ తరువాయి..

చేస్తున్న ఆపరేషన్ చివరి దశకు చేరుకుంది. కేరళ నుంచి వచ్చిన కెడావర్ డాగ్స్ గుర్తించిన స్పాట్స్‌తో తవ్వకాలు చేపట్టిన రెస్క్యూ టీం మృతదేహాన్ని గుర్తించారు. కార్మికులను రక్షించేందుకు 11 రెస్క్యూ టీంలు 15 రోజుల నుంచి నిరంతరం తీవ్రంగా శ్రమించాయి. వివిధ మార్గాల ద్వారా ప్రమాదం జరిగే ప్రాంతానికి చేరుకోవడానికి తీవ్రంగా ప్రయత్నించారు. అయినా వారి ప్రయత్నాలు ఫలించలేదు. వాళ్లంతా ప్రాణాలతో ఉన్నారని లోపలికి



నిరంతరంగా ఆక్సిజన్ పంపించారు. ఇన్ని రోజుల తర్వాత ఇప్పుడు మృతదేహాల భాగాలు కనిపించడంతో అంతా షాక్ తిన్నారు. ఇంకా లోతుగా వెళ్తే మరింత మంది మృతదేహాలు వెలికితీయనున్నారు. మొదటి రెండు రోజుల్లోనే 13.50 కిలోమీటర్ల వరకు రెస్క్యూ టీంలు చేరుకోగలిగాయి. మిగతా కొద్ది దూరం వెళ్లేందుకు టీబీఎం అడ్డంకిగా మారింది. మట్టి, బురద కూడా వారికి ఆటంకం కలిగించింది. ఎన్ని రకాలుగా ప్రయత్నించినా లోపలికి వెళ్లే మార్గం దొరకలేదు. కనీసం కార్మికుల మృతతదేహాలైనా దొరుకుతాయో లేదో అన్న అనుమానం కలిగింది. రెస్క్యూ ఆపరేషన్‌లో కేరళకు చెందిన కెడావర్ డాగ్స్ రంగంలోకి దించారు. దీంతో అధికారులు పురోగతి సాధించారు. ఆ డాగ్స్ మూడు స్పాట్‌లను గుర్తించాయి. అనంతరం అక్కడ తవ్వకాలు జరిగిన అదికారులకు మనిషి మృతేదేహం దొరికింది. అక్కడ ఇరుక్కుపోయిన టీబీఎంలో కార్మికుడి చేయి ఇరుక్కున్నట్టు తేల్చారు. దీంతో మరింత లోతుగా తవ్వేందుకు యత్నిస్తున్నారు.

## ఎమ్మెల్సీగా విజయశాంతి

మొదటిపేజీ తరువాయి..

వచ్చారు. ఇప్పుడు ఢిల్లీ పెద్దలను ఒప్పించి ఎమ్మెల్సీ టికెట్ తెచ్చుకున్నారు. మొదటగా తల్లి తెలంగాణ అనే పార్టీ పెట్టిన విజయశాంతి తర్వాత చాలా పార్టీలు మారారు. బీజేపీ నుంచి బీఆర్ఎస్, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్, కాంగ్రెస్ నుంచి బీజేపీ, బీజేపీ నుంచి గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలోకి మారు. ఇదే ఆమెకు పెద్ద మైనస్‌గా చెబుతున్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు మెదక్ నుంచి ఎంపీగా పోటీ చేసి ఓసారి గెలిచారు. ఆ తర్వాత ఆ పార్టీకి, కేసీఆర్‌కు దూరమయ్యారు.

MANAPPURAM HOME FINANCE LTD.

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**

ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్

CIN : U65923K12010PIC039179

**రిజిష్టర్డ్ కార్యాలయం:** IV/470A (OLD) W/638A (కొత్త) మణప్పురం హౌస్ వలపాడ్ త్రిస్సూర్, కేరళ 680567

**కార్పొరేట్ కార్యాలయం:** మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నం. 301 నుండి 315, ఎ వింగ్, 'కనాకియ వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబై-400093, మహారాష్ట్ర. **ఫోన్ నంబర్:** 022-66211000, **వెబ్‌సైట్:** www.manappuramhomefin.com

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కోసం)

అయితే, దిగువ సంతకందారు **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (MAHOFIN)** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ *[యాక్ట్], 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(12) మరియు రూల్ 9 కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని మరియు దానిపై వర్తించే వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలను కోరుతూ **డిమాండ్ నోటీసు** జారీ చేశారు. రుణగ్రహీత పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, కింద సంతకందారు పైన పేర్కొన్న *[యాక్ట్] నియమాలలోని నిబంధన 9తో చదవబడిన సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను వినియోగించి, ఇక్కడ వివరించిన ఆస్తిని **సింబాలిక్** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతోంది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు క్రింద పేర్కొన్న విధంగా సంబంధిత ఆస్తులకు మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉంటాయి:

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత పేరు/లోన్ అకౌంట్ నంబర్ / బ్రాంచ్ | ఇంట్రెస్ట్ క్రియేట్ చేయబడిన సెక్యూర్డ్ అసెట్‌కు సంబంధించి వివరణ | డిమాండ్ నోటీసు పంపిన తేదీ & బకాయి మొత్తం | స్వాధీనతా తేదీ |
|---|---|---|---|---|
| 1. | పూజారి సుష్మ<br>ఆత్మకూరి హరీష్ కుమార్<br>/MHL00720008173/<br>వరంగల్ | 68.28 చదరపు గజాల విస్తీర్ణం లేదా 57.08 చదరపు మీటర్లు, H.No. 17-2-342/N3, సర్వే నెం-461లో, ఉరుస్ గ్రామం, ఖిలా వరంగల్ మండలం, కరీంబాద్, వరంగల్, నాని గార్డెన్స్ దగ్గర, వరంగల్, P.O. ఉరుస్ జాగీర్, జిల్లా - వరంగల్, తెలంగాణ, పిన్: 506002. తూర్పు- 12 అడుగుల రోడ్డు, పడమర-వై. రాజయ్య యొక్క ప్లాట్, దక్షిణం: ఆర్. స్వామి ప్లాట్, ఉత్తరం-H.no. 17-2-342/A ఇతరుల యొక్క భాగం | 11-12-2024 & రూ. 477412/- | 06-03-2025 |
| 2. | పిట్ట రాజేష్<br>పిట్ట అపర్ణ<br>మండల గణేష్<br>/NLAP0072006138/<br>వరంగల్ | 188.00 చదరపు గజాలు లేదా 157.18 చదరపు మీటర్లు, బేరింగ్ Gwmc H.No 16-1-607, S.R.R తోట, కరీమాబాద్, వరంగల్ సిటీ & మునిసిపల్ కార్పోరేషన్, వాణి విద్యా నికేతన్ హై స్కూల్ సమీపంలో, కరీమాబాద్, జిల్లా - వరంగల్, తెలంగాణ, పిన్: 506002. తూర్పు-25 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర- A. రాజశేఖరం యొక్క H.no.16-1-605 దక్షిణం :- సామల సూర్య ప్రకాష్ యొక్క H.no-16-1-608/1, ఉత్తరం-25 అడుగుల వెడల్పు రోడ్డు | 11-12-2024 & రూ.1013954/- | 06-03-2025 |
| 3. | మురవత్ హరి<br>మురవత్ సుమిత్ర<br>మురవత్ రాజు<br>/NLAP0072003003/<br>వరంగల్ | H.No.2-48 లోని 156.00 చదరపు గజాల విస్తీర్ణం లేదా 130.436 చదరపు మీటర్లు, వేలైర్ గ్రామంలో, ధర్మసాగర్ మండలం, వరంగల్‌లో జిల్లా, సబ్ రిజిస్ట్రార్ ఘన్‌పూర్, P.O. వెలైర్ Bo, వరంగల్, తెలంగాణ, పిన్: 506142. తూర్పు-Gp రోడ్, పడమర-M. లాలాసింగ్ హౌస్, దక్షిణం- M. గన్యా హౌస్, ఉత్తరం-M. బిక్షపతి హౌస్ | 11-12-2024 & రూ.584312/- | 06-03-2025 |
| 4 | చుంచు రాధ<br>చుంచు రవి<br>/MHL00720024065/<br>వరంగల్ | H నెం.5/235 లోని 242.00 చదరపు గజాలు లేదా 293.64 చదరపు మీటర్ల బిల్టప్ ఏరియాతో Acc రూఫ్ విస్తీర్ణం 285.00 Sq Ft విస్తీర్ణంలో నిర్మించబడిన బండారుపల్లి గ్రామం & గ్రామపంచాయతీ, ములుగు మండలం ములుగు జిల్లా, P.O. బండారుపల్లి, వరంగల్, తెలంగాణ, పిన్: 506343. తూర్పు - జె.సాక్కయ్య ఇల్లు, పడమర-ఆర్ & బి రోడ్, దక్షిణం- ఎస్.మొగిలి ఇల్లు, ఉత్తరం- ఎం సదానందం ఓపెన్ ప్లేస్ | 12-12-2024 & రూ.413909/- | 06-03-2025 |

తేది : 10 మార్చి 2025
ప్రదేశం : తెలంగాణ

సం/-
అధీకృత అధికారి,
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

## గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ కన్నుమూత

టీటీడీ ఆస్థాన విద్వాంసుడు, ప్రముఖ గాయకుడు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (76) కన్నుమూశారు. కృష్ణవేణి, నరసింహారావు దంపతులకు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ రాజమండ్రిలో జన్మించారు. కానీ తిరుపతి ఆయన స్వస్థలంగా మారిపోయింది. గాయని ఎస్ జానకి మేనల్లుడు. తిరుమల తిరుపతి దేవస్థానంలో 1978 నుండి 2006 వరకు ఆస్థాన గాయకుడిగా గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ ఉన్నారు. 600లకు పైగా అన్నమాచార్య సంకీర్తనలకు గరిమెళ్ల వారు స్వరకల్పన చేశారు. "వినరో భాగ్యము విష్ణుకథ..", "జగడపు చనువుల జాజర..", "పిడికిట తలంబ్రాల పెండ్లి కూతురు.." వంటి సుప్రసిద్ధ కీర్తనలకు స్వరాలను సమకూర్చారు. సంప్రదాయ కర్ణాటక సంగీతంలో, లలిత సంగీతంలో, జానపద సంగీతంలోనూ గరిమెళ్ల ప్రపంచ ప్రఖ్యాతి సాధించారు. కర్ణాటక సంగీతంలో గరిమెళ్ల డిప్లొమా చేశారు. ఆల్ ఇండియా రేడియోలో ఏ-గ్రేడ్ గాయకుడు. సంగీత కళానిధి నేదునూరి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అన్నమాచార్య సంకీర్తనలలో పట్టు సాధించారు. కేవలం సంగీతం నేర్చుకోవటమే కాకుండా, అన్నమాచార్య



సంకీర్తనల స్వరకల్పనలోనూ, వాటికి సంగీత స్వరాలతో కూడిన పుస్తకాలు ప్రచురించడంలోనూ, సిడి రికార్డింగ్ లలోనూ గరిమెళ్ల విశేష కృషి చేశారు. 1978లో అన్నమాచార్య ప్రాజెక్ట్ లో గాయకుడిగా చేరి ఆస్థాన విద్వాంసుడి స్థానం సాధించే వరకూ ఆయన ప్రయాణం సాగింది. 2006లో పదవీ విరమణ పొందారు. 6000లకు పైగా కచేరీలు చేశాడు. 600లకు పైగా అన్నమాచార్య కీర్తనలకు స్వరకల్పన చేశాడు. టీటీడీ కోసం వేలాది ఆడియో క్యాసెట్ లు పాడారు. టిటిడి ఆస్థాన విద్వాంసుడు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ భౌతికకాయానికి టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి నివాళి అర్పించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు భూమన మాట్లాడుతూ.. గరిమెళ్ల కన్నుమూత మనకు తీరని లోటు అన్నారు.

## మహిళా సాధికారిక అవార్డు పొందిన వాకిట శ్రీదేవి



సంగారెడ్డి సాక్ష్యం మార్చ్ 9: హరితహారం విద్యా సేవలకు గాను అన్నారం జడ్పీహెచ్ఎస్ జీవశాస్త్ర ఉపా ధ్యాయురాలు వాకిట శ్రీదేవి కి మహిళా సాధికారత అవార్డు లభించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా గ్రీన్ ఇండియా సొసైటీ జ్యోతి రెడ్డి ఆధ్వర్యంలో వాకిట శ్రీదేవి కి ఈ అవార్డు దక్కింది. ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీ రాంరెడ్డి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సెంటర్లో ఈ అవార్డు అందుకున్నారు. 2015లో జిల్లాస్థాయిలో హరితహారం విద్యా సేవలకు గాను 51 వేల రూపాయల నగదును జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఈఓ చేతుల మీదుగా సంగారెడ్డి పరేడ్ గ్రౌండ్లో అవార్డులు అందుకున్నారు. వీరికి అవార్డులు దక్కడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ఆర్య వైశ్య నాయకుడు బండారు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాశీ సమారాధన



కోదాడ మార్చి 9 (సాక్ష్యం) పట్టణానికి చెందిన ఆర్యవైశ్య నాయకులు బండారు శ్రీనివాస రావు ఝాన్సీ లక్ష్మి లు ఇటీవల కాలంలో కాశీ, ప్రయాగ, అయోధ్య, కుంభమేళా సందర్శించి స్వామి వారిని దర్శించుకొని కోదాడ విచ్చేసిన తర్వాత భవాని నగర్ లోని తన గృహంలో ఆదివారం కాశీ సమారాధన కార్యక్రమం చేసి బందు మిత్రులకు శ్రేయోభిలాషులకు ప్రసాదం పంపిణీ చేసి ఆతిధ్యం ఏర్పాటు చేశారు. అర్య వైశ్యులు రాయపూడి వెంకట నారాయణ, సేకు శ్రీనివాసరావు,కాళంగి వెంకటేశ్వర్లు, ఆదారపు మధు,తూములూరి ఉపేందర్,పలువురు వాసవి క్లబ్ బాధ్యులు జగిని ప్రసాద్,చల్లా లక్ష్మి నరసయ్య,పైడిమర్రి సతీష్,ఇమ్మడి సతీష్ బాబు, దేవరశెట్టి శంకర్, సేకు రమేష్,పత్తి నరేందర్,శ్రీరంగం లక్ష్మణ్,నాగుబండి పురుషోత్తం, ,పైడిమర్రి రామారావు పాల్గొన్నారు.

## రావిరాల బుచ్చయ్య మరణం తీరని లోటు



చిట్యాల మార్చి 09(సాక్ష్యం); చిట్యాల మండలము వట్టిమర్తి గ్రామానికి చెందిన తొలితరం విప్లవ రచయితల సంఘం సభ్యులు రావిరాల బుచ్చయ్య శనివారం నాడు హైదరాబాదులో మరణించారు ఆయన మరణం సాహితీ రంగానికి తీరని లోటు అని పలువురు కవులు అన్నారు. 1977లోనే విముక్తి పథం లోనే గ్రంథం రాశారు1964 లో చిందు రామవ్వ అనే నవల రాశారు అనేక కథలు నాటకాలు రాసి టీవీ ఆర్టిస్ట్ నాటక కర్తగా సుప్రసిద్ధులు అని పలువురు గుర్తు చేసుకుని ఆయన మరణం తీరని లోటు అని పలువురు కవులు సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎద్దుల అంజిరెడ్డి,పెరుమాళ్ళ ఆనంద్, కూడాల గోవర్ధన్,డాక్టర్ సాగర్ల సత్తయ్య,డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య,దర్శనం అంజయ్య,మేరెడ్డి యాదగిరిరెడ్డి,నర్రా లవెందర్ రెడ్డి, బూరుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప జాతర మహోత్సవంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్



నారాయణఖేడ్ మార్చ్ 9(సాక్ష్యం న్యూస్) మనూర్ మండల పరిధిలోని దన్వర్ గ్రామంలో ఈరోజు బీరప్ప జాతర మహోత్సవంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం స్వామి వారిని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు తదనంతరం గ్రామ పెద్దలు ఎమ్మెల్యే గారిని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు బోజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దిగంబర్ రెడ్డి మాజీ సర్పంచ్,వేంకట్ రాం రెడ్డి,వెంకట్ రెడ్డి, శాంకరప్ప,పండరి పాటిల్, జ్ఞానే శ్వర్ రావు,విఠల్ రెడ్డి, కిష్ట రెడ్డి,మానికయ్య,శమయ్య,తుక్కయ్య, గ్రామ ప్రజలు మరియు గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.


## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




సాక్ష్యం న్యూస్ సదాశివపేట: సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో 1997 / 1999 సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల సదాశివపేట పట్టణంలో చదువుకున్న పూర్వ విద్యార్థుల మరియు అధ్యాపకుల సమ్మేళనం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో విద్యార్థులంతా సమావేశమయ్యారు ఆ రోజుల్లో కలిసి చదువుకున్న సంతోషాలను తిరిగి తమ అంగీకారాలను పునరావలంభించుకున్నారు. గతం పై స్మృతులను మరియు ఒకరికొకరు పరిచయాలను ఏర్పరచుకున్నారు తాము ఎక్కడ ఉద్యోగం చేస్తున్నారు పరిచయాలు పెంచుకున్నారు పాఠశాలల రోజులు సంబరాలను ఆడిన ఆటలను ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను మరియు ఇతర అనుభవాలను మళ్లీ గుర్తు చేసుకున్నారు తమ పాఠశాల జీవితం సరదాగా ఉండేదని ఆహారం విందు లాంటి గుర్తింపులు గుర్తుతెచ్చుకున్నారు పాత జ్ఞాపకాలను తలచుకొంటూ గుర్తు చేసుకోవడానికి ఇది ఒక చక్కని అవకాశం అని సంతోషంగా గడిపారు స్నేహితులు కలవడం మాకు బోధించిన ఉపాధ్యాయులను కలవడం ఇది ఒక అద్భుతమైన అవకాశం అని అన్నారు.

## తక్కువ ధరతో నాణ్యత లేని మందులు కొని రైతులు మోసపోవద్దు

(సాక్ష్యం న్యూస్) మార్చి09 దంతాలపల్లి ప్రతినిధి: దంతాలపల్లి మండలంలోని పలుగ్రామాలలో (వేములపల్లి, కుమ్మరి కుంట్ల, రేపోణి) తక్కువ ధరలకే మంచి కంపెనీ మందులు( పెస్టిసిడ్స్) అని చెప్పి రైతులకు నకిలీ మందులు అమ్మడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి పి. వాహిని ఆదివారం ఒక ప్రకటనలో తెలియజెశారు.ఇందుకు సంబంధించిన గుంజ సైదులు అనే వ్యక్తి తుంగతుర్తి మండలం సంగెం గ్రామం, సూర్యాపేట జిల్లాకు చెందిన వ్యక్తి గ్రామాలలో తిరుగుతూ రైతులను నేరుగా సంప్రదించి నకిలీ మందుల అమ్మకాలు చేయడం జరుగుతుంది.ఇతని మీద పెద్ద వంగర పోలీస్ స్టేషన్లో కేసు కూడా నమోదు కావడం జరిగింది.కావున రైతులెవరు ఇలాంటి మోసపూరిత వ్యక్తులు అమ్మే నకిలీ మందులను కొనుగోలు చేసి మోసపోకూడదు. ఈ విధంగా ఎవరైనా గ్రామాల్లో తిరుగుతూ మందులను అమ్మే ప్రయత్నం చేస్తుంటే వెంటనే వ్యవసాయ శాఖ వారికి గాని పోలీసు శాఖ వారికి సమాచారం అందించగలరని మండల వ్యవసాయ అధికారిని తెలియజేశారు.




ఉత్తమ కూచిపూడి డాన్సర్ అవార్డ్ అందుకొన్న జోగిపేట పట్టణంకు చెందిన చిన్నారి చాపల అనుపమ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విసన్ నేసనల్ బుక్ అఫ్ రికార్డ్స్ వారి ద్వార ఈరోజు హైదరాబాదు నగరంలోని రవీంద్ర భారతిలో అనుపమ ఉత్తమ కూచిపూడి అవార్డును అందచేసారు ఈ రోజు హైద్రాబాద్ రవీంద్ర భారతి లో తెలంగాణ ప్రభుత్వ భాష సంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో జరిగిన సాంస్కృతిక కార్యక్రమం లో శ్రీ దైవజ్ఞ శర్మ అనుపమకు ఉత్తమ కూచిపూడి నృత్య అవార్డు అందచేసారు. అనుపమ సంగారెడ్డి పట్టణంకు చెందిన నాట్య గురువు గీత యజ్ఞశ్రీ వద్ద కూచిపూడి నృత్య శిక్షణ పొందుతున్నది. జోగిపేట పట్టణంలోని ఆక్స్ ఫర్డ్ స్కూల్ పూర్వ విద్యార్థిని అనుపమను ఆ పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ నాగేశ్వరరావుతో పాటు అథితులు అందరు అభినందించారు.

## గ్రామ పంచాయితీల్లో మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి

- గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి
- సంఘం రాష్ట్ర కార్యదర్శి చాగంటి వెంకటయ్య



(సాక్ష్యం న్యూస్) మార్చి09 దంతాలపల్లి ప్రతినిధి తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) దంతాలపల్లి మండల స్థాయి విస్తృత సమావేశం కందగట్ల యాకయ్య అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో చాగంటి వెంకటయ్య యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు గ్రామాలలో పారిశుధ్యం మంచినీటి సరఫరా వీధిలైట్లు ప్రభుత్వ కులగణన సర్వే మరియుప్రభుత్వం చేపట్టే అనేక కార్యక్రమాలలో ఎన్నో సంవత్సరాలుగా పనులు చేస్తున్న, ఎన్ని ప్రభుత్వాలు మారిన కనీస వేతనాలు అమలుకు నోచుకోక చాలా దుర్భరమైన జీవితాలను గడుపుతున్నారని 2019లో జీవో నెంబర్ 51 వచ్చిన తర్వాత మల్టీ పర్పస్ వర్కర్ విధానంతో అనేక మంది సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని కరెంటు సరఫరా ట్రాక్టర్ నిర్వహణ ఇతర పనులలో నైపుణ్యం లేని పనుల వలన రాష్ట్రంలో పంచాయతీ కార్మికులు అనేకమంది చనిపోయారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని జీవో నెంబర్ 51ని సవరించాలని మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని ప్రస్తుతం జీవో నెంబర్ 60 ప్రకారం ఉద్యోగుల అందరికీ వేతనాలు చెల్లించాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని అందర్నీ పర్మినెంట్ చేయాలని పీఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని ప్రతి కార్మికునికి 15 లక్షల రూపాయల తగ్గకుండా ఇన్సూరెన్స్ అమలు చేయాలని కోరారు రాష్ట్రంలో మల్టీ పర్పస్ వర్కర్ విధానం వల్ల ఆదివారం గాని పండుగ సెలవులు గాని పని గంటలు గాని లేకుండా కట్టు బానిసల్ల పనులు చేయిస్తున్నారని ఇటువంటి విధానం మారాలని రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం మార్పును తీసుకొస్తా అన్నదని కానీ గ్రామ పంచాయతీ కార్మికులకు మెడకు ఉరితాడుగా బిగించుకొని ఉన్న మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయడానికి నిర్ణయం తీసుకోవడంలేదని మా పంచాయతీ ఉద్యోగ కార్మికులకు మార్పును తీసుకురావాలని అందరికీ కనీస వేతనాలు అమలు చేస్తానని మేనిఫెస్టోలో పెట్టి అనేక ఆందోళన నిర్వహిస్తున్నప్పటికీ ఈ ప్రభుత్వం పంచాయతీ కార్మికుల సమస్యల పట్ల పట్టించుకోవడంలేదని రాష్ట్రంలో త్వరలో జరిగే బడ్జెట్ సమావేశాల సందర్భంగా పంచాయతీ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులవలె గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెల ఒకటో తారీకు వేతనాలు చెల్లిస్తానని ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే రెండు నెలలు అయిపోయిన అమలు కాలేదని రాష్ట్రంలో బకాయి పడిన వేతనాలను వెంటనే చెల్లించాలని తక్షణమే వేతనాల చెల్లింపులకు నిర్ణయం తీసుకొని అమలు చేయాలని లేని యెడల రాష్ట్రంలో ఉద్యమాలను ఉధృతం చేస్తాం అని డిమాండ్ చేశారు. అదేవిధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హాజరైన మహిళలను సాలువులతో సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో బండ్ల అప్పి రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శ ఎండి మహినుద్దీన్ జిల్లా అధ్యక్షులు వివిధ గ్రామాల సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం నూతన కమిటీని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగినది.గౌరవ సలహాదారుగా గోనెల ఎల్ల య్య, అధ్యక్షులు కందగట్ల యాకయ్య, ప్రధాన కార్యదర్శి కారెం సురేష్, ఉపాధ్యక్షులు ధనికన కంట్లమయ్య బండి యాకనాదం, సహాయ కార్యదర్శి పూర్ణచందర్, ప్రచార కార్యదర్శి సోమవారం సైదులు, కోశాధికారి పఢిదం సోమలింగం, కార్యవర్గ సభ్యులు పంతం వెంకటవీరయ్య, వెంకటేశ్వర్లు, రామయ్య,గంగమ్మ,మల్లమ్మ,బద్రు శ్రీనివాస్, మౌనిక, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ పోలీస్ ఎవర్ విక్టోరియస్



**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సిపికి పోలీసు అధికారుల ఘనంగా వీడ్కోలు**

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :వరంగల్ పోలీస్ ఎవర్ విక్టోరియస్ని, ఇక్కడ పనిచేయడం సంతృప్తినిచ్చిందని బదిలీపై వెళ్ళుతున్న పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్కు బదిలీపై వెళ్ళుతున్న అంబర్ కిషోర్ ఝాతో పాటు, సిఐడి ఎస్పీగా బదిలీ అయిన ఈస్ట్జోన్ డిసిపి రవీందర్ను వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులు ఆదివారం ఘనంగా సత్కరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, బదిలీపై వెళ్ళుతున్న అంబర్ కిషోర్ పాటు డిసిపి రవీందర్లను పుష్పాగుచ్చాలు అందజేసి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ వరంగల్ జిల్లాతో ఆరు సంవత్సరాల అనుబంధం వుందని, ఒఎస్డీగాను, ఎస్పీగా ఇక్కడే పనిచేయడంతో పోలీస్ కమిషనర్గా కుడా వరంగల్లో పనిచేయడం చాలా సంతోషాన్ని కలిగించిందని. నేరస్థులను పట్టుకోవడం వరంగల్ పోలీసులు దిట్టయని, ఎలాంటి పని అయిన దానిని విజయవంతంగా పూర్తి చేయడంలో వరంగల్ పోలీసుల ప్రత్యేకతని కొనియాడారు. రాణిరుద్రమ దేవి పాలించిన ఈ నెలపై పనిచేసినందుకు నేను గర్వపడుతున్నాని పోలీస్ కమిషనర్ తెలిపారు. డిసిపి రవీందర్ మాట్లాడుతూ ఈస్ట్జోన్ డిసిపిగా పనిచేయడం సంతృప్తి కలిగించిందని, ఇక్కడి అధికారులు, సిబ్బంది సమన్వయంతో చెయడం ఇక్కడి పోలీసుల ప్రత్యేకతని డిసిపి తెలిపారు.పూల వాహనంలో అంబర్ కిషోర్ ఝాకు ఘనంగా వీడ్కోలుబదిలీపై వెళ్ళుతున్న పోలీస్ కమిషనర్ కమిషనర్ అంబర్ కిషోర్ను సుందరంగా పూలతో అలంకరించిన పోలీస్ వాహనాన్ని డిసిపి స్థాయి నుండి కానిస్టేబుల్ వరకు త్రాడుతో వాహనాన్ని లాగుతూ గౌరవంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమములో డిసిపిలు షేక్ సలీమా, రాజమహేంద్రనాయక్, అంకిత్కుమర్, ఏఎస్పీ చెతన్య, అదనపు డిసిపిలు రవి, సురేష్కుమార్తో పాటు, ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు,ఆర్.ఐలు, ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలు ఇతర పోలీస్, పరిపాలన విభాగం సిబ్బంది పాల్గోన్నారు.

## పెండింగ్లో ఉన్న రైతుల పాల బిల్లులు వెంటనే చెల్లించాలి



చిట్యాల మార్చి 09(సాక్ష్యం); మదర్ డైరీ కి పాలు పోసిన రైతులకు రెండు నెలలకు పైగా ఉన్న పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య డిమాండ్ చేశారు ఆదివారం నాడు చిట్యాల మండలం ఎలికట్ట గ్రామంలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ టయానికి అనుబంధంగా పాడి పరిశ్రమ రైతులకు కొద్దిపాటి ఉపశమనాన్ని కలిగిస్తుంది నమ్మి ప్రభుత్వ సంస్థలైన మదర్ డైరీ కి పాలు పోస్తే నెలలు నెలలుగా బిల్లులు పెండింగ్ పెట్టడం సరైన విధానం కాదు అని అన్నారు. ప్రభుత్వము అధికారులు చిత్తశుద్ధి లేకపోవడం వల్ల ఈ ప్రాంతంలో సాగు నీరును ముందస్తుగా చెరువులు నింపి భూగర్భ జలాలు పెంచే విషయంలో నిర్లక్ష్యంగా వల్ల రైతులు వేసిన పంట పొలాలు ఎండిపోయి ఆర్థికంగా నష్టపోయారని అన్నారు .ప్రజా ప్రతినిధుల గొప్పల కోసం చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్టుగా పంటలు ఎండిపోయిన తర్వాత నీటిని విడుదల చేయడం వల్ల నీరు వృధా అవుతున్నది తప్ప ఎండిన పొలాలకు ఉపయోగపడేది లేదన్నారు ఇప్పటికైనా నీటిని వృధా చేయకుండా గొలుసు కట్టు పద్ధతుల్లో చెరువులను నింపి భూగర్భ జలాలు పెరిగే విధంగా చేసి రాబోయే వేసవి కరువు నుండి ప్రజలను కాపాడాలని కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు ఉయ్యాల సత్తయ్య పెర్క శంకరయ్య ముత్తయ్య అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బాలికల హాస్టల్ భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దొంతి



నర్సంపేట మార్చి9 (సాక్ష్యం న్యూస్ ) : వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహ ప్రాంగణంలో నూతన భవన నిర్మాణానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ గిరిజన బాలికల వసతి కోసం కోటి యాభై ఏడు లక్షల రూపాయలతో విద్యార్థినుల సౌకర్యార్థం అదనపు భవనం నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. అన్ని సౌకర్యాలతో కూడిన అదునాతన భవనం నిర్మించబోతున్నామని విద్యార్థినుల చదువు కోసం అన్ని రకాల సహాయ సహకారాలు అందించి వారి విద్యాభివృద్ధికి తొడ్పడతానన్నారు. బాలికలు మంచిగా చదువుకొని ఉన్నత స్థానంలో ఉండాలని అకాంక్షించారు. పాఠశాల వంటశాల, భోజనశాల,పరిసర ప్రాంతాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. కోతుల బెడద లేకుండా ఉండటానికి హాస్టల్లో ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ , పెండెం రామానంద్ ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పుస్తె మెట్టెలు బహుకరించిన సేవ రత్న అవార్డు గ్రహీత బిసి రాష్ట్ర నాయకులు బండారి గంగాధర్!!

సాక్ష్యం న్యూస్ ,శివంపేట.సంగారెడ్డి జిల్లా హత్నూర మండల్ దౌల్తాబాద్ గ్రామానికి చెందిన పిల్లమొల స్వప్న & ప్రభాకర్ దంపతుల కూతురు దేవిశ్రీ సుదర్శన్ దంపతుల వివాహానికి పుస్తె మెట్టలు బహూకరించిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అనునిత్యం ప్రజలలో ఉండే నాయకుడు మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు సేవా రత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్ పుస్తె మెట్టెలు బహుకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొన్నాల వెంకటేశం బిజిఆర్ అధ్యక్షులు కుమ్మరి నాగరాజు బండారి సాయి కిరణ్ కుమ్మరి ప్రసాద్ బోను విక్రమ్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ కూచిపూడి డాన్సర్ అవార్డు అందుకున్న చిన్నారి చాపల అనుపమ

సాక్ష్యం న్యూస్ ,శివంపేట. ఉత్తమ కూచిపూడి డాన్సర్ అవార్డ్ అందుకొన్న జోగిపేట పట్టణంకు చెందిన చిన్నారి చాపల అనుపమ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విసన్ నేషనల్ బుక్ అఫ్ రికార్డ్స్ వారి ద్వార ఈరోజు హైదరాబాదు నగరంలోని రవీంద్ర భారతిలో అనుపమ ఉత్తమ కూచిపూడి అవార్డును అందచేసారు ఈ రోజు హైద్రాబాద్ రవీంద్ర భారతి లో తెలంగాణ ప్రభుత్వ భాష సంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో జరిగిన సాంస్కృతిక కార్యక్రమం లో శ్రీ దైవజ్ఞ శర్మ అనుపమకు ఉత్తమ కూచిపూడి నృత్య అవార్డు అందచేసారు. అనుపమ సంగారెడ్డి పట్టణంకు చెందిన నాట్య గురువు గీత యజ్ఞశ్రీ వద్ద కూచిపూడి నృత్య శిక్షణ పొందుతున్నది. జోగిపేట పట్టణంలోని ఆక్స్ ఫర్డ్ స్కూల్ పూర్వ విద్యార్థిని అనుపమను ఆ పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ నాగేశ్వరరావుతో పాటు అథితులు అందరు అభినందించారు.




## దాసరి మల్లయ్య మృతి జిల్లా ప్రజలకు తీరనిలోటు

**దాసరి మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



(సాక్ష్యం న్యూస్) మార్చి 09 తొర్రూర్ ప్రతినిధి స్వాతంత్ర సమరయోధులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ దాసరి మల్లయ్య చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం దయాకర్ రావు మాట్లాడుతూ..తొర్రూర్ లో స్వాతంత్ర్య సమరయోధుడు దాసరి మల్లయ్య విగ్రహ ఏర్పాటు కు ప్రభుత్వం సహకరించాలన్నారు.స్వాతంత్ర్య సమరయోదుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాలమహానాడు సీనియర్ నాయకులు,తొర్రూర్ కు 25 సంవత్సరాలు ఉపసర్పంచ్ గా జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శిగా మరియు పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇన్చార్జి చైర్మన్గా పీసీసీ సభ్యులుగా సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉండి అనేక మంది యువకులను ప్రోత్సహించి రాజకీయ, ప్రజా సేవలు అందించిన వ్యక్తి అని దాసరి మల్లయ్య సేవలను గుర్తుచేసుకున్నారు మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు బారాస నాయకులు మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ పట్టణ పార్టీ అధ్యక్షులు బిందు శ్రీనివాస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి మాజీ కౌన్సిలర్ ఎన్నమనేని శ్రీనివాస్, కుర్ర శ్రీనివాస్,సీనియర్ నాయకులు ఆశయ్య, 8వ వార్డు ఇన్చార్జ్ రాజు మాల మహానాడు జాతీయ కార్యదర్శి యశోద భాస్కర్ రాష్ట్ర నాయకులు దాసరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు ఆయుర్వేద చుక్కల పంపిణీ..



దేవరకద్ర, సాక్ష్యం మార్చి 9: దేవరకద్ర మండలం గోపన్ పల్లి లో ఆదివారం పుష్య నక్షత్రం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సేవా భారతి మరియు కోట్ల భగవంతు రెడ్డి సేవాసమితి వారి ఆధ్వర్యంలో చిన్నారులకు ఆయుర్వేద చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. 0-15 సంవత్సరాల వారికి ఈ చుక్కలను వేశారు. ఈ కార్యక్రమంలో కోట్ల రాందేవ్ రెడ్డి, వల్లభ్ రెడ్డి, రాజు, బుచ్చన్న, వడ్డే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చేవెళ్ల ఏసిపి..



దేవరకద్ర, సాక్ష్యం మార్చి 9 దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని అడ్డాకల్ మండలంలో ఆదివారం జరిగిన పలు వివాహ కార్యక్రమాలకు చేవెళ్ల ఏసిపి బి. కిషన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే మహబూబ్ నగర్ లో కూడా జరిగిన పలు వివాహ కార్యక్రమాలకు కూడా ఏసిపి కిషన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే..



దేవరకద్ర, సాక్ష్యం మార్చి 9 దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని భూత్పూర్ మండలం పోతులమడుగులో ఆదివారం జరిగిన పలు వివాహాలకు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధువు వరులను ఆశీర్వదించారు. అలాగే మహబూబ్ నగర్, జడ్చర్లలలో జరిగిన పలు వివాహ కార్యక్రమాలకు కూడా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బండారి శాంతి కుమార్ ను పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



మహబూబ్ నగర్ ప్రతినిది సాక్ష్యం మార్చి 9: బీజేపీ రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్ గారి తండ్రి బండారి లక్ష్మణ్ అకాల మరణం పట్ల మహబూబ్ నగర్ లోని ఎండుగొండ లో గల వారి ఇంటిని చేరుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ .అనంతరం భాజపా కోశాధికారి శాంతి కుమార్ ను వారి కుటుంబ సభ్యులని బండి పరామర్శించారు. కేంద్ర మంత్రి వెంట నాగు రావు నామోజీ రతంగ్ పాండు రెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి . శ్రీ వర్ధన్ రెడ్డి, అందే బాబయ్య తదితరులు పాల్గొన్నారు.



# మహిళలనుఆర్థికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి , మార్చి 09,(సాక్ష్యం న్యూస్) ,
మహిళలను ఆర్థికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా లక్పత్ దీదీ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని భారతీయ జనతా పార్టీ మణుగూరు పట్టణ మాజీ అధ్యక్షులు లింగంపల్లి రమేష్ అన్నారుఎమ్ శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జనతా పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మణుగూరు మండలంబాపనకుంట గ్రామానికి చెందిన సింగరేణి అవుట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికురాలు చల్ల



నరసమ్మ, బీర జయ హర్షిని ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ మహిళలను ఆర్థికంగా రాజకీయంగా నిలబెట్టాలన్నదే ప్రధాని నరేంద్ర మోడీ ఆశ ,ఆకాంక్ష అని,ప్రతి మహిళలో భారతమాతను చూసుకునే గొప్ప పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు .భారత ప్రధాని నరేంద్ర మోడీ గమహిళల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని మహిళలకు చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్ కల్పించడం ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. మహిళలను ఆర్థికవేత్తలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో లక్పత్ దీదీ పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. భారత రాష్ట్రపతిగా ఒక ఆదివాసి మహిళను దేశ ఆర్థిక మంత్రిగా నిర్మల సీతారామన్ ను నియమించడం భారతీయ జనతా పార్టీ మహిళలపై ఎంత విశ్వాసంతో ఉన్నది అనేది అర్థమవుతుందన్నారు. మహిళలను భారతమాతగా గౌరవించే పార్టీ కేవలం భారతీయ జనతా పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి బిరా రమేష్. గుంటక వెంకటేశ్వర్లు. భోగ వెంకట్. వాకపల్లి ప్రవీణ్. తదితరులు ,పాల్గొన్నారు.

## విద్యార్థుల మానసిక ఉల్లాసానికి ఆటపాటలు దోహదం

కోదాడ మార్చి 9 (సాక్ష్యం)
పట్టణంలో ఉన్న ఆదిత్య స్కూల్ యాన్యువల్ డే ఆదివారం పట్టణంలో హుజూర్ నగర్ రోడ్డు లో శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. చిన్న పిల్లల ఆట పాటలు పలువురిని అలరించాయి. ముఖ్య అతీథులుగా డాక్టర్ గౌరీ నాథ్, డాక్టర్ నిర్మల, కౌన్సిలర్ సుశీల రాజు, మరియు







ఈనాడు పుల్లయ్య , గంధం బంగారు బాబు హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి ఈ సందర్భంగా మాట్లాడారు. చిన్నపిల్లల మానసిక ఉల్లసానికి ఎంతగానో ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అనేది ఎంతగానో హర్షించదగ్గ విషయం అని స్కూల్ యాజమాన్యాన్ని, టీచర్స్ ను అభినందించారు. విద్యార్థులకు చదువుతోపాటు ఆటపాటలు ఉండాలని అన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ కొండపల్లి హైందవి, గూడూరు అంజలి, మహబూబా, శ్వేత, వనిత పాల్గొన్నారు.

## కామినేని సహకారంతో ఉచిత వైద్య శిబిరం

చిట్యాల మార్చి 09(సాక్ష్యం):
చిట్యాల పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమాచార హక్కు ప్రజా చైతన్య సమితి అధ్యక్షులు బొడ్డు బాబురావు ఆధ్వర్యంలో కామినేని హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో దాదాపు 200 మందికి పైగా వైద్య సేవలు వినియోగించుకున్నారని ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సమాచార హక్కు ప్రజా చైతన్య సమితి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా హక్కుల సాధన కోసమే ప్రపంచ మహిళా దినోత్సవం

**మహిళలు అన్ని రంగాలలో రాణించడానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట.**

**మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన మహిళ ఉద్యోగులకు బహుమతుల ప్రధానం.**

**అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన మహిళా ఉద్యోగులకు ప్రశంసపత్రాలు అందుచేత.**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

ములుగు ప్రతినిధి
మార్చి 09 సాక్ష్యం న్యూస్
రాష్ట్ర ప్రభుత్వం మహిళలు అన్ని రంగాలలో రాణించడానికి పలు రకాల పథకాలు ప్రవేశపెడుతుందని, ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, అదనపు కలెక్టర్ సంపత్ రావు లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ప్రారంభోత్సవం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో ఈ నెల 5, 6 తేదీలలో జిల్లాలోని మహిళా ఉద్యోగులకు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో 16 రకాల క్రీడా పోటీలను నిర్వహించగా విజేతలకు మంత్రి సీతక్క బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచంలో మహిళ లేనిదే లోకం



లేదని, మహిళలతోనే ప్రపంచం ఉందని ఆమె అన్నారు. రాష్ట్రంలోని మహిళలకు అన్ని రంగాలలో ప్రాధాన్యత ఇవ్వడానికి సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరోవ చూస్తున్నారని, మహిళల హక్కుల సాధన కోసం నిర్ణయాలు తీసుకుంటున్నారని వివరించారు. కష్టాలలో ఉన్న మహిళ కుటుంబాలను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి పలు నిర్ణయాలు తీసుకున్నారని, మహిళలను అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేస్తున్నానని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణంతో పాటు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఇందిరమ్మ మహిళ క్యాంటీన్ ఏర్పాటు చేయడంతో పాటు పెట్రోల్ పంపు, రైస్ మిల్లులు, సోలార్ పవర్ తయారీ, ఆర్టీసీ బస్సులతో పాటు పలు రంగాల్లో అభివృద్ధి చెందడానికి ఆర్థిక సాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో పురుషులతో సమానంగా మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో ఇప్పటికే 37% మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని, మగ బిడ్డతో సమానంగా ఆడబిడ్డకు హక్కులు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మహిళా సంఘాలకు ఎక్కడలేని విధంగా 21 వేల 635 కోట్ల రూపాయలతో మహిళా సంఘాల గ్రూపులకు నిధులు కేటాయించి పలు పథకాలలో భాగస్వామ్యం చేశామని, డాక్రా గ్రూప్ మహిళలు ప్రతి నెల 5 లక్షల రూపాయల ఆదాయం పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల పాత్ర చాలా ముఖ్యమైనదని, మహిళలకు పెద్దపీట వేస్తుందని, మహిళలు విద్య, ఉపాధి రంగాల్లోముందు ఉన్నారని, సమానత్వం, మహిళా సాధికారత, సాధించాలనీ, మహిళల సమాన హక్కులను కల్పించడం జరిగింది అన్నారు. సామాజిక, సాంకేతిక రంగాల్లో పురోగతిని ప్రోత్సహించాలని, విద్య, ఉపాధి వంటి రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా మహిళలు ముందుంటారని, ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక స్వావలంబన, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఒక మహిళ విజయవంతురాలు అయితే కుటుంబంతో పాటు సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని, మహిళల





మేధాశక్తి చాలా గొప్పదన్నారు. సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమని వారిని అన్ని రంగాలలో పురోగమించేలా చేయడమే ప్రభుత్వ సంకల్పం అన్నారు. ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా మాట్లాడుతూ జిల్లా మంత్రి తొ పాటు మేమందరం మహిళలు శక్తివంతంగా ఆత్మస్థైర్యము తో ముందుకు వెళ్తున్నమని, అన్ని రంగాల్లో మహిళలు పురుషులతో పాటు సమాన పనిచేసి జిల్లా ను అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్లడానికి తమ వంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం మహిళా దినోత్సవ సందర్భంగా మంత్రి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్,డిడబ్లూఓ శిరీష, జిల్లా లోని వివిధ శాఖల మహిళ ఉద్యోగులు, టి జి ఓ, టి ఎన్ జి ఓ సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి దొరల పాలనకు చరమగీతం పాడాలి..

**మా వాటా మా ఇజ్జత్ మా పదవుల కోసం మరో పోరాటం..**

**రేవంత్ రెడ్డి, డీకే అరుణ లో ఎన్నిసార్లు పార్టీలు మారారు..!!**

**అధికార దాహమే వారి ఆకాంక్ష...**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు సత్తా చాటాలి..**

**బీసీ జేఏసీ రాజకీయ సదస్సు లో తీన్మార్ మల్లన్న.**

మహబూబ్ నగర్ ప్రతినిది సాక్ష్యం మార్చ్ 9:
ఏళ్ల తరబడి అగ్రవర్ణ ఆదిపత్యానికి అన్ని రాజకీయంగా ఎదుర్కోలేక రెడ్డిలు దొంగ దెబ్బ తీసి చంపారని గుర్తు చేశారు. ఎర్ర సత్యం అమర్ రహే అని ఆయన నినాదాలు ఇచ్చారు. అధికారం కోసం డీకే అరుణ, రేవంత్ రెడ్డి ఎన్నో పార్టీలు మారారని ఆయన ఆరోపించారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో వారు మారారని మండిపడ్డారు. బిజెపి, కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే ఏ డబ్ల్యు సి ని తొలగించాలని డిమాండ్ చేశారు. ఏ డబ్ల్యూ సి వల్ల మన బీసీ బిడ్డలకు రావాల్సిన ఉద్యోగాలు కోల్పోతున్నామని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ఇంతవరకు దోచుకున్నది చాలాని, ఇకమీదట మన పదవులు మనం దక్కించుకోవాలంటే మనమందరం ఒకే తాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. మన ప్రభుత్వాలు బీసీలను దోపిడీకి గురి చేశారని, వీటన్నిటికీ ఒకటే మూలం బీసీ లకు రాజ్యాధికారం కాబట్టి మన పక్షాన పోరాడేందుకు మనకు తీన్మార్ మల్లన్న ఉన్నాడని అతనిని కాపాడుకొని రాజ్యాధికార దిశగా అడుగులు వేద్దామన్నారు..బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు మాట్లాడుతూఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా బీసీల అడ్డగా మారబోతుందని భవిష్యత్తులో అన్ని స్థానాల్లో బీసీలే రేపు ఎమ్మెల్యేలుగా గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టే సమయం ఆసన్నమైందన్నారు.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దాదాపు 40 బీసీ కుల సంఘ ప్రతినిధులు ఈ సదస్సు హాజరయ్యారని ఇంకా చాలామంది వివిధ రూపాలుగా తమ మద్దతు ప్రకటించారు అని



రంగాల్లో వెనుకబడిపోయిన బీసీలు రాజ్యాధికారం సాధించినప్పుడే వారి భవిష్యత్తు బంగారు మయమైతుందని తీన్మార్ మల్లన్న అన్నారు. 70 సంవత్సరాల రెడ్డి దొరల పాలనకు చరమగీతం పాడాలని తీన్మార్ మల్లన్న అన్నారు. మహబూబ్ నగర్ లోని క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఆదివారం బీసీ ఐక్యవేదిక రాజకీయ సదస్సు జరిగింది. ఈ సదస్సుకు తీన్మార్ మల్లన్న ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈడబ్ల్యూఎస్ తొలగించాలన్నారు. బీసీ దళిత బహుజనులందరూ ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీలు మారే వాళ్ళది ప్రజాసేవ కాదు, అధికార దాహం.. అని ఆయన విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో మనమే నిలబడి సత్తా చాటాలని సూచించారు. అలాగే రాజ్యాధికారం కోసం అడుగులు ముందుకు వేయాలన్నారు. మా వాటా మా ఇజ్జత్ మా పదవులు మాకు కావాలన్నారు. ఈ సందర్భంగా రాజ్యాధికారం దక్కే వరకు మేమంతా కలిసే ఉంటామని ప్రమాణం చేయించారు. మన బీసీ పులిబిడ్డ ఎర్ర సత్యం అన్నను



మధ్యల చిచ్చు పెట్టేందుకు కుట్రలు పన్నుతున్నారని వాటన్నిటిని కొట్టి పారేయాలని తీన్మార్ మల్లన్న సూచించారు. బీసీ జేఏసీ సమన్వయకర్త వట్టే జానయ్య యాదవ్ మాట్లాడుతూ మనందరి పక్షాన ఈరోజు ఎంతో ధైర్యంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలను చైతన్య పరుస్తూ ఏకతాటి మీకు తెచ్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న తీన్మార్ మల్లన్నకు మనందరం సంపూర్ణ మద్దతు ప్రకటించి భవిష్యత్తులో అతనికి వెన్నుదన్నుగా నిలిచేందుకు సిద్ధంగా ఉండాలన్నారు..
ఎన్నో ఏళ్లుగా అధికారంలో ఉండి అగ్రవర్ణ సూర్యారావు అన్నారు..మన ఓటు మనకే వేసుకుందామని ఆయన మాట్లాడుతూ అగ్రవర్ణ వాళ్ళు ఎన్ని కుట్రలు చేసినా భవిష్యత్తు బీసీ లదే రాజ్యాధికారం అన్నారు.. ఈ కార్యక్రమంలో రవి ముదిరాజ్ తీన్మార్ మల్లన్న టీం మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు,ఎం. శ్రీనివాస్ సాగర్ బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు,మైత్రి యాదయ్యబీసీ జేఏసీ నాయకుడు, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు,విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## కనకదుర్గ అమ్మవారి 22వ వార్షిక మహెూత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

చిట్యాల మార్చి 09(సాక్ష్యం)
చిట్యాల పట్టణంలో కనకదుర్గ అమ్మవారి దేవాలయ 22వ వార్షిక మహెూత్సవము ఈనెల 15వ తేదీన అత్యంత వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నకరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆయన నివాసంలో వార్షిక మహెూత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించడం జరిగింది అనంతరం కమిటీ సభ్యులు ఉత్సవాలకు ఎమ్మెల్యేను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు,డైరెక్టర్లు గంజి వెంకటేశం,వనమా నిఖిల్,రుద్రారం లింగయ్య, వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి కాంగ్రెస్ నాయకులు బొబ్బలి రాంరెడ్డి,కర్నాటి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సంఘాలకు మార్కెటింగ్ లో కొత్త మార్గదర్శకం..

### నాలెడ్జి సిటీలో మహిళా ఉత్పత్తుల ప్రదర్శన

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 09,(సాక్ష్యం న్యూస్)
జిల్లా కలెక్టర్ జితేశ్.వి. పాటిల్ ఆలోచన మేరకు, ఎక్స్ ప్లోర్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం హైదరాబాద్ మాదాపూర్లోని నాలెడ్జి సిటీలో ఓ ఆర్గనైజేషన్ నిర్వహించిన రన్ ఫర్ హర్ అనే కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి మహిళలు పాల్గొని తమ ఉత్పత్తులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో 10 కిలోమీటర్లు, 5 కిలోమీటర్లు, 3 కిలోమీటర్ల రన్ నిర్వహించబడిం





దన్నారు, ఇందులో సుమారు 1000 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి మహిళలు స్వయంగా తయారుచేసిన కరక్కాయ టీ పౌడర్, తేనే, ఫ్లేవర్ తేనే, విప్పపూలు, విప్పనూనె, మిల్లెట్స్‌తో తయారుచేసిన మిల్లెట్ బిస్కెట్స్, గిరి ప్రొడక్ట్స్ అయిన సబ్బులు, న్యూట్రిమిక్స్ , డ్రైమిక్స్ వంటి వివిధ ఉత్పత్తులు ఆకర్షణీయమైన ప్యాకింగ్‌లో ప్రదర్శించబడ్డాయి. వాటి ఆకర్షణీయమైన ప్యాకింగ్ సందర్శకులను విశేషంగా ఆకర్షించింది. ఈ ఉత్పత్తులను ఈవెంట్‌లో పాల్గొన్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, వైద్యులు, వివిధ రంగాల్లో ఉన్న మహిళలు విశేషంగా కొనుగోలు చేసి ప్రోత్సాహం చూపించారు. కలెక్టర్ ఆలోచనకు మహిళా సంఘాల ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఎం నాగ జ్యోతి , ఏపీఎం వెంకయ్య తదితరులు పాల్గొని మహిళల ఉత్పత్తులకు ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

## నేడు దేవరకద్ర ఎమ్మెల్యే పర్యటన..

దేవరకద్ర,సాక్ష్యం మార్చి 9
దేవరకద్ర నియోజకవర్గంలోని ఆయా మండలాలలో సోమవారం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పర్యటిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ముందుగా ఉదయం 9 గంటలకు చిన్నచింతకుంట మండలం ధమాగ్నాపూర్ లో జరుగు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే భూమి పూజ చేస్తారన్నారు. అలాగే 10 గంటలకు దేవరకద్ర మండలం మీన్గవానిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేసి ప్రారంభిస్తారన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని మూడ కార్యాలయంలో నిర్వహిస్తున్న సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొంటారన్నారు. 2 గంటలకు సిద్దయ్యపల్లి వయా నల్లగుట్ట, రాందాస్ తాండ నుండి బైపాస్ వరకు బీటి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేస్తారన్నారు. 2.30లకు కస్తూర్బా పాఠశాల వద్ద ఎనిమల్ భర్త కంట్రోల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారన్నారు. 3లకు కరివేన రోడ్డు నుండి వాల్యతాండ బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేస్తారన్నారు. కావున ఈ కార్యక్రమానికి ఆయా మండలాల ప్రజలు, మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కాంగ్రెస్ నాయకులు కోరారు.

## జాతీయమాలమహానాడు నూతనకమిటీ ఎన్నిక

### అధ్యక్ష, కార్యదర్శులుగా దివ్య, జయ

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి09, ( సాక్ష్యం న్యూస్):
జాతీయ మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా సంఘం నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా బోడ దివ్య, మద్దేటి జయ లను నియమించినట్లు జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణ మూర్తి తెలిపారు. ఆదివారం బూర్గంపహా డ్ మండలం, కృష్ణ సాగర్ గ్రామంలో జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి అధ్యక్షతన జరిగిన జాతీయ మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కృష్ణ సాగర్ గ్రామానికి చెందిన బోడ దివ్య ను జిల్లా అధ్యక్షురాలుగా,



భద్రాచలం పట్టణానికి చెందిన జిల్లా ప్రధాన కార్యదర్శిగా మద్దేటి జయలను నియమించినట్లు తెలిపారు. వారు గత ఐదు, ఆరు సంవత్సరాలుగా జాతీయ మాల మహానాడు నిజిల్లాలో బలోపేతం కోసం కృషి చేశారని కొనియాడారు. అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శులు దివ్య, జయ మాట్లాడుతూ తమపై నమ్మకంతో అధ్యక్ష,కార్యదర్శులు గా నియమించిన జిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు అద్దంకి దయాకర్, రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జాతీయ కార్యదర్శి, జిల్లా ఇన్ ఛార్జ్ అసోద భాస్కర్ ఆదేశాల మేరకు జిల్లాలో జాతీయ మాల మహానాడు సంఘాన్ని పటిష్టం చేయడం కోసం శక్తి వంచన మేర కృషి చేస్తామని వెల్లడించారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జాతీయ మాలమహానాడు ను బలోపేతం చేసే దిశలో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించి నూతన కమిటీలను నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్ల మాల మహానాడు అధ్యక్షులు తోటమల్ల గోపాలరావు, సీనియర్ నాయకులు బేతం బాబు, ఆన్లోటి నాగరాజు, ఉసిల్ల రాజేష్,గడేసుల జ్యోతి, గడేసుల మాధవి, బల్ల చంద్రకళ, నల్ల సరోజిని, ఎడ్ల మేరీ, పిల్లి సుశీల, ఉండేటి సుగుణ, పిల్లి పుష్ప, గుర్రం సావిత్రి, ఉల్లోజు కుమారి, గడేసుల సామ్రాజ్యం, కందుకూరి చిన్నక్క, సర్వేశ్వరరావు,బల్ల సందీప్, ఎడ్ల రాజు, ఎడ్ల శ్రీను,పిల్లి నాని, బొజ్జ ప్రేమలత,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా ఎన్నికైన గరిణె ఉమామహేశ్వరికి సన్మానం

కోదాడ మార్చి 9 (సాక్ష్యం)
వాసవి క్లబ్, కోదాడ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికైన గరిణే ఉ మామహేశ్వరి కి ఆదివారం నాడు కోదాడ లోని జ్యోతి అపార్ట్మెంట్ లోని వారి స్వగృహం లో శుభాకాంక్షలు తెలిపి, శాలువా తో సన్మానించి, బొకే అందజేసిన వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాస రావు.ఈ సందర్భంగా యస్ యస్ రావు



మాట్లాడుతూ ఆర్యవైశ్య మహిళల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.నూతన అధ్యక్షురాలు ఉమా మహేశ్వరి మాట్లాడుతూ తనపై విశ్వాసం తో తనను నియమించినందుకు ఆర్యవైశ్య సోదర ,సోదరీ మణులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో వాసవి క్లబ్ అధ్యక్షుడు సేకు శ్రీనివాసరావు,సెక్రటరీ పత్తి నరేందర్,కోశాధికారి, వెంపటి ప్రసాద్, ఆర్ సి బెలిదే భరత్ ,ఆర్ఎస్ బోనాల సైదారావు, జడ్ సి వంగవీటి నాగరాజు , డిపిసి ఇమ్మడి సతీష్ బాబు,వాసవి క్లబ్ ఆర్ఎస్ బండారు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు రంగా కోటేశ్వరరావు,గుడుగుంట్ల సాయి,గౌరవ సలహాదారులు గరిణే శ్రీధర్ లు పాల్గొన్నారు.

## మాలల సూచనలు పాటిస్తున్నారు

ఎస్సీ వర్గీకరణ అంశంలో సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ మండిపడ్డారు. వేర్వేరు మీడియా సమావేశాల్లో ఆ ఇద్దరు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై రేవంత్ రెడ్డి రెండు నాలుకల ధోరణిని అవలంభిస్తున్నారని, మాలల సూచనలు పాటిస్తున్నారని ఆరోపించారు. తాటికొండ రాజయ్య మీడియాతో మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తయిన తర్వాతే రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేయాలని డిమాండ్ చేశారు. అలా జరగకపోతే ఉద్యోగాల విషయంలో మాదిగ బిడ్డలు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని అన్నారు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై రేవంత్ రెడ్డి రెండు నాలుకల ధోరణిని మానుకోవాలని రాజయ్య సూచించారు. సీఎం రేవంత్ బయటకు మాదిగలకు అనుకూలంగా ఉన్నట్లు నటిస్తున్నా.. లోలోపల మాలలను ఆందోళనలకు ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. మాదిగ యువతను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వెంటనే ఉగ్యోగాల ఫలితాల ప్రకటనను నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు.ఎస్సీ వర్గీకరణకు తాము అనుకూలం అంటూనే సీఎం రేవంత్ రెడ్డి మాలల సూచనలు పక్కాగా అమలు చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆరోపించారు. మీడియాతో మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి కాకముందే ఉద్యోగాలన్నీ మాలలకు కట్టబెట్టే పనిలో సీఎం నిమగ్నమయ్యారని మండిపడ్డారు. అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాట నిలబెట్టుకోలేకపోతే.. సీఎం పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రేపటి నుంచి యూనివర్సిటీల్లో నిరవధిక దీక్షలకు దిగుతామని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ చట్టం అమల్లోకి వచ్చాకే రాష్ట్రంలో ఉద్యోగాలను భార్తీ చేయాలని మందకృష్ణ డిమాండ్ చేశారు.ఇదిలా ఉండగా.. సీఎం రేవంత్ రెడ్డి శనివారం మంద కృష్ణ మాదిగ బహిరంగ లేఖ రాశారు. ఎస్సీ వర్గీకరణ పూర్తయ్యేంత వరకు రాష్ట్రంలో అన్ని రకాల ఉద్యోగ నియామక పరీక్షల ఫలితాలను నిలిపివేయాలని సదరు లేఖలో పేర్కొన్నారు. ఈనెల 12 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ కోసం చట్టం చేస్తామని ప్రభుత్వం చెప్పిందని.. అంతలోనే గ్రూప్స్ ఫలితాల వెల్లడి తేదీలను ప్రకటించడం సరైంది కాదన్నారు. వర్గీకరణ జరగకముందే ఫలితాలు వెల్లడిస్తే ఎస్సీలకు మళ్లీ అన్యాయం జరుగుతుందని మందకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు.ఈనెల 6న సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా ఎస్సీ కులాల వర్గీకరణ ముసాయిదా బిల్లుకు మంత్రివర్గం ఏకపక్షంగా ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా న్యాయపరమైన చిక్కులు లేకుండా తుది మెరుగులు దిద్దాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# అధికారులు క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులను పరిశీలించాలి

**జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను అనుకున్న సమయంలో పూర్తి చేయాలి**

**రానున్న మహా మేడారం జాతరకు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వస్తే చర్యలు తప్పవు**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**





ములుగు ప్రతినిధి
మార్చి 09 సాక్ష్యం న్యూస్
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనులలో అన్ని శాఖల అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని, చేపట్టిన అభివృద్ధి పనులను నిర్ణీత సమయం లోపు పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని, క్రింది స్థాయి నుండి ఉన్నత అధికారుల వరకు ప్రతి పనిని పరిశీలించాలని సూచించారు. గ్రామాల్లో చేపడుతున్న పనితో పాటు జిల్లా స్థాయిలో చేపడుతున్న పనులను సంబంధిత అధికారులు నిత్యం పరిశీలించి నాణ్యతతో కూడిన పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి 100 కిలోమీటర్లు ఉండటం పాటు, గోదావరి పరివాహక ప్రాంతం 100 కిలోమీటర్లు ఉందని, పలు ప్రాంతాల నుండి వచ్చే పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ట్రైబల్ వెల్ఫేర్ శాఖల నుండి చేపట్టిన పనులను నాణ్యత లోపించకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ప్రస్తుత వేసవికాలంలో గ్రామాలలో మంచినీటి ఎద్దడి ఏర్పడకుండా సంబంధిత అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. వేసవికాలంలో తాగునీటి ఇబ్బందులు ఏర్పడకుండా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని దానికి అనుగుణంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, సాగు నీటిని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఐటీడీఏ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రానున్న మహా మేడారం జాతరను పురస్కరించుకొని చేపట్టనున్న పనులపై అధికారులు అంచనాలు తయారు చేయాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పలు రకాల పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయని పక్షంలో చర్యలు తప్పవని, ఈ విషయంలో సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని మంత్రి తెలిపారు. వేసవి కాలం మూసే వరకు జిల్లాలోని పలు గ్రామాలకు పలు శాఖల ద్వారా చేపట్టిన పనులను రెండు నెలల కాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాలలో మంచి నీటిని సరఫరా చేసే ట్యాంకులను శుభ్రం చేయాలని, గ్రామాలలోని చెరువు కుంటలలో నీరు లేని సమయంలో వాటికి అవసరమైన మరమ్మతులను చేపట్టాలని, ప్రతి చెరువు కుంటను సాగునీరు, త్రాగునీరుకు అనుకూలంగా ఉండే విధంగా పనులు చేయాలని మంత్రి అన్నారు.ఈ సమావేశం లో ఆర్ డి ఓ వెంకటేష్, ఆర్ అండ్ బి, పి.ఆర్, ట్రైబల్ వెల్ఫేర్, నేషనల్ హైవే, ఆర్ డ బ్లు ఎస్, ఇర్రిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ ప్రారంభోత్సవం

ములుగు ప్రతినిధి
మార్చి 09 సాక్ష్యం న్యూస్
ములుగు జిల్లా కేంద్రం లో పోలీస్






కాన్ఫరెన్స్ హాల్ ను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లా ఎస్పీ డా. శబరీష్.పి ఐపీఎస్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., తో కలిసి ప్రారంభోత్సవం చేశారు.
అనంతరం మంత్రి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో పోలీస్ అధికారులతో సమావేశాలు నిర్వహించేందుకుగాను కాన్ఫరెన్స్ హాల్ ఎంతో ఉ పయోగపడుతుందని అన్నారు. అలాగే జిల్లాలో నేషనల్ హైవే ఉన్నందున రోడ్డు ప్రమాదాలు తగ్గేందుకు కృషి చేయాలని, యువత మత్తు మాదకద్రవ్యాల బారిన పడకుండా గంజాయి సరఫరా జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, మహిళలపై జరిగే నేరాలలో నేరస్థులతో కఠినంగా వ్యవహరించాలని అన్నారు, జిల్లాలో రోడ్డు భద్రత, మత్తు మాదక ద్రవ్యాల పై ప్రజలలో అవగాహన కలిగించేలా జిల్లా పోలీస్ యంత్రాంగం చేస్తున్న కృషిని అభినందించారు. అలాగే ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపీఎస్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో మహిళలపై జరిగే నేరాలను నివారించడంలో ములుగు జిల్లా పోలీస్ ముందుందని అన్నారు.
అలాగే రోడ్డు భద్రత పై ప్రజలలో అవగాహన కలిగించే విధంగా వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలియజేశారు. మత్తు మాదక ద్రవ్యాల పై ప్రజలలో అవగాహన కలిగించే విధంగా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ తెలియజేశారు.
జిల్లా పోలీసు యంత్రాంగం ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసు నినాదాన్ని అనుసరిస్తూనే నేరస్తులతో మాత్రం కఠినంగా వ్యవహరిస్తుందని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ, అడిషనల్ ఎస్పీ సదానందం, ములుగు డి.ఎస్.పి రవీందర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ములుగు జిల్లా సిఐ లు, ఆర్ ఐ లు, ఎస్ఐ లు, ఆర్ ఎస్ ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వం..

**-కౌకుంట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డి..**

దేవరకద్ర, సాక్ష్యం మార్చి 9
ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు పాటు పడుతుందని కౌకుంట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డి అన్నారు. కౌకుంట్ల మండలం ఇస్రంపల్లిలో ఆదివారం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సహకారంతో మంజూరైన సిసి రోడ్ల పనులను శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి రాఘవేందర్ రెడ్డి ప్రసంగించారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. గ్రామాలలో అన్ని మౌలిక వసతులు కల్పించాలన్న ఉ ద్దేశంతో ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సహకారంతో గ్రామానికి సిసి రోడ్లు మంజూరు కావడంతో గ్రామస్తుల తరఫున



ఎమ్మెల్యేకు రాఘవేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రహదారులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని భావించి గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలకు సైతం సీసీ రోడ్లను మంజూరు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని రాఘవేందర్ రెడ్డి అన్నారు. గ్రామానికి సిసి రోడ్లు మంజూరు కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తపరిచారు. ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గొల్ల కృష్ణయ్య, సలాం, వాకిటి కృష్ణయ్య, కావలి రాజు, తిరుపతయ్య, గొల్ల వెంకట్ రాములు, కురువ చంద్రయ్య, ఎండి రసూల్, బురాన్, నన్నేమియా, వాకిటి శ్రీనివాసులు, కురువమన్యం, కురువ కృష్ణయ్య లపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

### -40 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు..
### -అప్పటి ఉపాధ్యాయులకు ఘన సన్మానం..

దేవరకద్ర, సాక్ష్యం ఫిబ్రవరి 9
వారంతా పూర్వ విద్యార్థులు... వారంతా వివిధ హోదాల్లో స్థిరపడ్డారు...దాదాపు 40 ఏళ్ల తర్వాత మళ్లీ కలుసుకున్నారు.. దీంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి.. ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి... చదువులమ్మ



చెట్టు కింద కలుసుకున్న వీరంతా రోజంతా హాయిగా కబుర్లతో కాలక్షేపం చేశారు.. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకొని సంబరపడ్డారు.. అందరు కలిసిమెలిసి భోజనాలు చేశారు..దీనికి స్థానిక శ్రీనివాస గార్డెన్ ఫంక్షన్ హాల్ వేదిక అయింది. దేవరకద్రలో ఆదివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1984-85లో 10వ తరగతి చదువుకున్న ఆ బ్యాచ్ కి చెందిన విద్యార్థులు అపూర్వ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి అప్పట్లో విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను కూడా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఎన్నో ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు పరిచయం చేసుకున్నారు. కొంతమంది పూర్వ విద్యార్థులు కుటుంబ సమేతంగా ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకుంటూ చదివిన బడి పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు. ఆనాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువు కారణంగా ఈరోజు వివిధ స్థాయిలో స్థిరపడ్డామన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి హాజరైన అప్పటి ప్రధానోపాధ్యాయులు కేవీ నర్సింలు, ఉపాధ్యాయులు రామాచారి, మాధవరెడ్డి, శ్రీనివాసరెడ్డి, పిఈటి వెంకటయ్య, అబ్దుల్ గని, బుచ్చిరెడ్డి, లక్ష్మణ్ లకు పూలమాలలతో సన్మానించి మెమెంటోలతో సత్కరించారు. పాదాభివందనాలు చేసి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అలాగే ఈ కార్యక్రమానికి హాజరైన ఎన్నారై మోహన్ రెడ్డి, వైద్యుడు సుధాకర్ రెడ్డి లకు అప్పటి ఉపాధ్యాయుల ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉ ద్దేశించి అప్పటి ఉపాధ్యాయులు ప్రసంగిస్తూ ఇంత పెద్ద ఎత్తున కొన్నేళ్ళ తర్వాత ఇలాంటి కార్యక్రమాలను జరుపుకోవడం ఎంతో అభినంద నీయమన్నారు. కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 35 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# స్త్రీ లేనిదే జననం లేదు గమనం లేదు..

### మహిళలు అన్ని రంగాల్లో అగ్రగామిగా ఎదగాలి..

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం





భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 09,(సాక్ష్యం న్యూస్ ), స్త్రీ లేనిదే జననం లేదని, గమనం లేదని , మారుతున్న కాలంతో పాటు మహిళలు కూడా అన్ని రంగాల్లో అగ్రగామిగా ఎదగాలని ప్రముఖ వైద్యురాలు గైనకాలజిస్ట్ డాక్టర్ సంఘమిత్ర ,టీజీటీడబ్ల్యాయూ ఆర్ జేసీ గురుకుల పాఠశాల హెచ్ఎం రాణి, హెచ్ఎంఎస్ యూనియన్ ఉపాధ్యక్షురాలు శ్రీలత , రాణి అన్నారు. శనివారం మణుగూరులోని సంతోష్ నగర్ అంబేడ్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో పురుషులకు ధీటుగా మహిళలు కూడా తమ సత్తా చాటుతూ ఆర్థికంగా, సామాజికంగా ఉ న్నత స్థాయికి చేరుకుంటున్నారన్నారు. సోషల్ మీడియాలో మహిళలపై వివిధ రకాల వేధింపులు, మోసాలు అధికమవుతున్న నేపథ్యంలో వాటిని అరికడుతూ స్వీయ జాగ్రత్తలను పాటిస్తూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళల సాధికారత కోసం కృషి చేసిన ఎంతోమంది గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకుంటూ ముందుకు సాగాలన్నారు. అనంతరం కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి మహిళా నాయకులు కరుణ, స్వరూప, కల్పన, సువర్ణ, శైలజ, స్వేచ్ఛ, భద్రమ్మ, నాగమణి, సునిత, తిరుపతమ్మ, విజయ, పూలమ్మ, ప్రియాంక, ఉష, కవిత, రజిత, శాంతి, శ్రావణి, సుప్రియ , ప్రవంతి ,శృతి,తదితరులు పాల్గొన్నారు.

# జయహో 'భారత్'

- ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ విజేత భారత్
- మూడోసారి విజేతగా నిలిచిన టీమ్ఇండియా
- ఫైనల్‌లో 4 వికెట్ల తేడాతో ఘన విజయం
- హాఫ్ సెంచరీతో చెలరేగిన రోహిత్..





భారత్ సాధించింది. కివీస్ పై ప్రతీకార విజయం సాధించింది. అలాగే వరుసగా రెండో ఐసీసీ ఫైనల్లో విజేతగా నిలిచింది. టోర్నీలో ఒక్క మ్యాచ్ కూడా కోల్పోకుండా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ టైటిల్ ను కైవసం చేసుకుంది. టైటిల్ ఫేవరెట్ గా బరిలోకి దిగిన భారత్ స్థాయికి తగ్గ ఆటతీరు ప్రదర్శించి, ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలిచింది. తొలుత రోహిత్ కెప్టెన్ ఇన్నింగ్స్ (76)తో మంచి స్టార్ట్ అందిస్తే, తర్వాతి బ్యాటర్లు దాన్ని కొనసాగించి, భారత్ ని చాంపియన్ గా నిలిపారు. దుబాయ్ లో నిలిచింది. అలాగే 2000లో ఇదే టోర్నీ ఫైనల్లో కివీస్ చేతిలో ఎదురైన ఓటమికి ఘనంగా బదులు తీర్చుకుంది. ఛేదనలో భారత్ కు అతిపెద్ద తురుపుముక్కగా రోహిత్ శర్మ నిలిచాడు. ప్రత్యర్థి బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్న రోహిత్ శర్మ.. ఆరంభంలోనే ఫ్లయింగ్ స్టార్ట్ ఇచ్చాడు. అలాగే రోహిత్ ఒకవైపు రెచ్చిపోతుంటే, స్ట్రైక్ రొటేట్ చేస్తూ శుభమాన్ గిల్ (31) చక్కని సహకారం అందించాడు. దీంతో మంచి స్కోరుతో 19 ఓవర్లపాటు వికెట్ కోల్పోకుండా భారత్



ఆదివారం జరిగిన మెగాటోర్నీ ఫైనల్లో టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 251 పరుగులు చేసింది. డారైల్ మిషెల్ (63) స్టన్నింగ్ ఫిఫ్టీతో ఆకట్టుకున్నాడు. వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ కు రెండేసి వికెట్లు దక్కాయి. అనంతరం ఛేదనను 49 ఓవర్లలో 6 వికెట్లకు 254 పరుగులు చేసింది. శ్రేయస్ అయ్యర్ (48) ఉపయుక్త ఇన్నింగ్స్ ఆడాడు. బౌలర్లలో మిషెల్ శాంట్నర్, మైకెల్ బ్రాస్ వెల్ కు రెండేసి వికెట్లు దక్కాయి. ఈ విజయంతో భారత్ రికార్డు స్థాయిలో ఈ టోర్నీని మూడోసారి కైవసం చేసుకుని సత్తా చాటింది. 2002, 2013లో విజేతగా నిలిచిన భారత్.. ఈసారి కూడా విన్నర్ గా సాధికారికంగా బ్యాటింగ్ చేసింది. ఈ క్రమంలో 41 బంతుల్లోనే రోహిత్ ఫిఫ్టీ పూర్తి చేసుకున్నాడు. ఈక్రమంలో రోహిత్-గిల్ జంట తొలి వికెట్ కు 105 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. అయితే కివీస్ కెప్టెన్ మిషెల్ శాంట్నర్ ఒక్కసారిగా మలుపు తిప్పాడు. ఇన్నింగ్స్ 19వ ఓవర్లో సాఫీగా సాగుతున్న భారత్ కు డబుల్ షాక్ తాకింది. తొలుత సూపర్ మేన్ క్యాచ్ తో గిల్ ను గ్లెన్ ఫిలిఫ్స్ పెవిలియన్ కు పంపించాడు. అలాగే తర్వాతి ఓవర్లో మైకేల్ బ్రాస్ వెల్.. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (1)ని ఎల్బీగా పెవిలియన్ కు పంపాడు. ఈ దశలో తీవ్రమైన ఒత్తిడి నెలకొంది. అయితే ఈ ఒత్తిడిలో రోహిత్ కు స్టంపౌట్ కావడంతో మ్యాచ్ చేజారుతుందా..? అని అనిపించింది. ఈ దశలో అక్షర్ పటేల్ (29) తో శ్రేయస్ అయ్యర్ కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. వీరిద్దరూ 61 పరుగులు జోడించడంతో మ్యాచ్ దాదాపు భారత్ చేతుల్లోకి వచ్చింది. అయితే స్వల్ప వ్యవధిలో వీరిద్దరూ ఔటవడంతో జట్టు కాస్త ఒత్తిడిలో పడింది. ఇంకా 49 పరుగులు చేయాల్సిన దశలో మ్యాచ్ సమంగా నిలిచింది. ఈ దశలో కేఎల్ రాహుల్ (34 నాటౌట్), హార్దిక్ పాండ్ (18) మ్యాచ్ ను దాదాపు ముగించారు. చివర్లో హార్దిక్ ఔటైనా, రవీంద్ర జడేజా (9 నాటౌట్) సూపర్ ఫోర్ తో జట్టును విజయ తీరాలకు చేర్చాడు. రోహిత్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్, రచిన్ రవీంద్రకు ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్ అవార్డు దక్కింది. అంతకుముందు న్యూజిలాండ్ 252 పరుగుల పోరాడే లక్ష్యాన్ని నమోదు చేసింది. మైకేల్ బ్రేస్‌వెల్(40 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 53 నాటౌట్), డారిల్ మిచెల్(101 బంతుల్లో 3 ఫోర్లతో 63) హాఫ్ సెంచరీలతో చెలరేగడంతో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 251 పరుగులు చేసింది. రచిన్ రవీంద్ర(29 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 37), గ్లేన్ ఫిలిప్స్(52 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 34)కీలక ఇన్నింగ్స్ ఆడారు. టీమిండియా స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తి(2/45), కుల్దీప్ యాదవ్(2/40) సత్తా చాటినా.. పేసర్లు మహమ్మద్ షమీ(1/74), హార్దిక్ పాండ్యా(0/30) దారుణంగా విఫలమయ్యారు. ముఖ్యంగా డెత్ ఓవర్లలో ధారళంగా పరుగులిచ్చారు. దాంతో న్యూజిలాండ్‌కు పోరాడే లక్ష్యం దక్కింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్‌కు ఓపెనర్లు విల్ యంగ్, రచిన్ రవీంద్ర శుభారంభం అందించారు. దూకుడైన బ్యాటింగ్‌తో వేగంగా పరుగులు చేశారు. ముఖ్యంగా హార్దిక్ పాండ్యా బౌలింగ్‌లో రచిన్ రవీంద్ర భారీ షాట్స్ ఆడాడు. అతను ఇచ్చిన రిటర్న్ క్యాచ్‌ను మహమ్మద్ షమీ నేలపాలు చేశాడు. పేసర్లను సునాయసంగా ఆడుతున్న ఈ జోడీని విడదీసేందుకు రోహిత్ శర్మ.. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని రంగంలోకి దింపి ఫలితాన్ని రాబట్టాడు. వరుణ్ చక్రవర్తి వేసిన ఏడో ఓవర్‌లో రచిన్ రవీంద్ర ఇచ్చిన క్యాచ్‌ను శ్రేయస్ అయ్యర్ నేలపాలు చేశాడు. కానీ అదే ఓవర్‌లో విల్ యంగ్‌ను ఔట్ చేసి వరుణ్ చక్రవర్తి.. తొలి వికెట్‌కు నమోదైన 57 పరుగుల భాగస్వామ్యానికి తెరదించాడు. పవర్ ప్లే అనంతరం కుల్దీప్ యాదవ్ వరుస ఓవర్లలో డేంజరస్ రచిన్ రవీంద్రతో పాటు కేన్ విలియమ్సన్‌ను పెవిలియన్ చేర్చి కివీస్‌ను కోలుకోలేని దెబ్బతీసాడు. మరోవైపు ఆచితూచి ఆడిన టామ్ లాథమ్‌ను జడేజా ఔట్ చేయగా.. గ్లేన్ ఫిలిప్స్‌తో కలిసి డారిల్ మిచెల్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. 91 బంతుల్లో అతను హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.. ఫిలిప్స్‌ను వరుణ్ చక్రవర్తి క్లీన్ బౌల్డ్ చేసి 6వ వికెట్‌కు నమోదైన 57 పరుగుల భాగస్వామ్యానికి తెరదించాడు.

## 9 క్యాచ్‌లు నేలపాలు!

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో టీమిండియా చెత్త రికార్డ్ నమోదు చేసింది. అత్యధిక క్యాచ్‌లు నేలపాలు చేసిన జట్టుగా అప్రతిష్టను మూటగట్టుకుంది. ఈ టోర్నీలో టీమిండియా మొత్తం 9 క్యాచ్‌లు నేలపాలు చేసింది. ఇందులో 5 క్యాచ్‌లు ఫైనల్లోనే జారవిడచడం గమనార్హం. కీలకమైన ఫైనల్లో టీమిండియా ఫీల్డింగ్‌లో దారుణంగా విఫలమైంది. ముఖ్యమైన క్యాచ్‌లతో పాటు పలు రనౌట్ అవకాశాలను చేజార్చుకుంది. న్యూజిలాండ్ ఓపెనర్ రచిన్ రవీంద్ర ఇచ్చిన రెండు క్యాచ్‌లను టీమిండియా అందుకోలేకపోయింది. అతను ఇచ్చిన రిటర్న్ క్యాచ్‌ను మహమ్మద్ షమీ వదిలేయగా...మరో క్యాచ్‌ను శ్రేయస్ అయ్యర్ అందుకోలేకపోయాడు. జడేజా బౌలింగ్‌లో డేంజరస్ గ్లేన్ ఫిలిప్స్ ఇచ్చిన క్యాచ్‌ను శుభ్‌మన్ గిల్ వదిలేసాడు. డారిల్ మిచెల్ ఇచ్చిన క్యాచ్‌లను రోహిత్ శర్మతో పాటు కేఎల్ రాహుల్ అందుకోలేకపోయారు. మైకేల్ బ్రేస్‌వెల్‌ను రనౌట్ చేసే అవకాశాన్ని కుల్దీప్ చేజార్చాడు. టీమిండియా ఫీల్డింగ్‌ను చూసి అనుష్క శర్మతో పాటు ఫ్యాన్స్ షాకయ్యారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉంటే న్యూజిలాండ్ మరింత తక్కువ స్కోర్‌కే పరిమితమయ్యేది. ఫైనల్ మ్యాచ్‌కు ముందు అద్భుత ఫీల్డింగ్ ప్రదర్శన చేసిన టీమిండియా.. కీలక మ్యాచ్‌లో మాత్రం తేలిపోయింది. దాంతో ఈ టోర్నీలోనే అత్యధిక క్యాచ్‌లు వదిలేసిన జట్టుగా అప్రతిష్టను మూటగట్టుకుంది. ఈ టోర్నీలో టీమిండియా క్యాచ్‌లు వదిలేసిన సామర్థ్యం 70 శాతంగా ఉండగా.. బంగ్లాదేశ్(66.6), పాకిస్థాన్(60) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 251 పరుగులు చేసింది. మైకేల్ బ్రేస్‌వెల్(40 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 53 నాటౌట్), డారిల్ మిచెల్(101 బంతుల్లో 3 ఫోర్లతో 63) హాఫ్ సెంచరీలతో రాణించారు. రచిన్ రవీంద్ర(29 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 37), గ్లేన్ ఫిలిప్స్(52 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 34)కీలక ఇన్నింగ్స్ ఆడారు. టీమిండియా స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తి(2/45), కుల్దీప్ యాదవ్(2/40) సత్తా చాటినా.. పేసర్లు మహమ్మద్ షమీ(1/74), హార్దిక్ పాండ్యా(0/30) దారుణంగా విఫలమయ్యారు. ముఖ్యంగా డెత్ ఓవర్లలో ధారళంగా పరుగులిచ్చారు.



## ఒంటి చేత్తో గాల్లోకి ఎగిరి కళ్లు చెదిరే క్యాచ్..

దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో భారత్ వర్సెస్ న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో, గ్లెన్ ఫిలిప్స్ మరోసారి ఇంటర్నెట్‌లో అందరినీ షాక్‌కి గురిచేశాడు. 28 ఏళ్ల గ్లెన్ ఫిలిప్స్ అద్భుతమైన క్యాచ్‌లు పట్టడంలో తనకంటూ ఒక పేరు తెచ్చుకున్న సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు ఎన్నో క్యాచ్‌లతో ఆశ్చర్యపరిచిన ఈ కివీస్ ప్లేయర్.. తాజాగా శుభ్‌మాన్ గిల్‌కు మైండ్ బ్లాక్ చేసేశాడు. దీంతో షాకైన గిల్ 31 పరుగులకే తన ఇన్నింగ్స్ ముగించాల్సి వచ్చింది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ సందడి చేస్తోంది. రోహిత్ శర్మ, శుభ్‌మాన్ గిల్ 252 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే సమయంలో మొదటి వికెట్‌కు 100 పరుగులకు పైగా భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ సమయంలో ఫిలిప్స్ కళ్లు చెదిరే క్యాచ్‌ను అందుకున్నాడు. 19వ ఓవర్ 4వ బంతికి, గిల్ ఏరియల్ షాట్‌తో బౌండరీని దాటించేందుకు ప్రయత్నించాడు. కానీ, షార్ట్-ఎక్స్‌ట్రా కవర్ పొజిషన్‌లో నిలబడిన ఫిలిప్స్ గాల్లోకి ఎగిరి క్యాచ్‌ను ఒంటి చేత్తో పూర్తి చేశాడు. దీంతో గిల్ షాక్‌కు గురయ్యాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో ఇదొక బెస్ట్ అయ్యే ఛాన్స్ ఉంది. అంతకుముందు మ్యాచ్‌లోనూ కోహ్లీని కూడా ఇలాంటి క్యాచ్‌తో షాక్‌కి గురిచేశాడు.



## జడేజా వన్డేల నుంచి రిటైర్మెంట్?

రవీంద్ర జడేజా బౌలింగ్ ముగించిన తర్వాత టీం ఇండియా బ్యాటింగ్ స్టార్ విరాట్ కోహ్లీ అతన్ని కౌగిలించుకున్నాడు. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరుగుతోన్న ఫైనల్ తర్వాత జడేజా వన్డేల నుంచి రిటైర్మెంట్ తీసుకుంటారని నెటిజన్లు ఊహాగానాలు చేస్తున్నారు. దీంతో ఈ ఫొటో సోషల్ మీడియాలో తెగ వైరలవుతోంది. అయితే, జడేజాను కౌగిలించుకున్న కోహ్లీ.. రిటైర్మెంట్ వార్తలకు ఆజ్యం పోసినట్లు నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో గతంలో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సందర్భంగా అశ్విన్ రిటైర్మెంట్ చేసిన సంగతి తెలిసిందే. అశ్విన్‌ను కూడా ఇలాగే హగ్ చేసుకున్న కోహ్లీ ఫొటోలను కూడా సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. దీంతో జడేజా రిటైర్మెంట్ చేస్తాడని అంతా భావిస్తున్నారు. సౌరాష్ట్ర ఆల్ రౌండర్ కివీస్‌తో జరిగిన మ్యాచ్‌లో 10-0-30-1తో ఆకట్టుకున్నాడు. 30 బంతుల్లో 14 పరుగులు చేసిన టామ్ లాథమ్‌ను ఎల్బీడబ్ల్యూగా పెవిలియన్ చేరాడు. ఈ సౌత్‌పా ఇప్పటికే టీ20ల నుంచి రిటైర్మెంట్ తీసుకున్న సంగతి తెలిసిందే. అలాగే కోహ్లీ, రోహిత్ శర్మ కూడా వన్డేల నుంచి రిటైర్మెంట్ తీసుకుంటారనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. జడేజా 2009లో అరంగేట్రం చేసి ఇప్పటివరకు 204 వన్డేలు ఆడాడు. 2013 ఛాంపియన్స్ ట్రోఫీలో మెన్ ఇన్ బ్లూ విజయంలో కీలక పాత్ర పోషించాడు. అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు.

## ఆ ఒక్క తప్పిదమే మా ఓటమిని శాసించింది

### న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ సాంట్నర్

బ్యాటింగ్ వైఫల్యమే తమ ఓటమిని శాసించిందని న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ సాంట్నర్ అన్నాడు. పవర్ ప్లేలో దక్కిన శుభారంభాన్ని కొనసాగించలేకపోయామని తెలిపాడు. ఐసీసీ అతను మమ్మల్ని బ్యాక్‌ఫుట్‌లో పెట్టాడు. కానీ మ్యాచ్‌లోని పరిస్థితులు ఒక్కసారి మారిపోతాయని మాకు తెలుసు. వికెట్లు తీస్తే పట్టు సాధించవచ్చని భావించాం. ప్రధాన టోర్నీల్లో రచిన్ రవీంద్ర



ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఆదివారం జరిగిన ఫైనల్లో టీమిండియా 4 వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించి టైటిల్ కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్ అనంతరం తమ పరాజయంపై స్పందించిన మిచెల్ సాంట్నర్.. టీమిండియా స్పిన్నర్లపై ప్రశంసల జల్లు కురిపించాడు. అసాధారణ ప్రదర్శనతో తమ ఓటమిని శాసించారని కొనియాడాడు. టీమిండియాలోని నలుగురు స్పిన్నర్లు వరల్డ్ క్లాస్ బౌలర్లని మెచ్చుకున్నాడు. బ్యాటింగ్‌లో తమ జట్టు 25 పరుగులు తక్కువ చేసిందని అభిప్రాయపడ్డాడు. 'ఇదో అద్భుతమైన టోర్నీ. మేం ఎన్నో సవాళ్లను సమష్టిగా ఎదుర్కొన్నాం. అద్భుతమైన క్రికెట్ ఆడాం. ఈ రోజు టాప్ క్లాస్ టీమ్ చేతిలో ఓడిపోయాం. ఈ మ్యాచ్‌లో ఓడినా.. మా ఆటగాళ్లు అద్భుత ప్రదర్శన కనబర్చారు. విభిన్న పరిస్థితుల్లో ముందుకొచ్చి మెరుగైన ప్రదర్శన చేశారు. ఓ కెప్టెన్‌గా మా ఆటగాళ్ల నుంచి ఇంతకంటే ఏం ఆశించాలి. భారత బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. పవర్ ప్లే తర్వాత మేం వరుసగా వికెట్లు కోల్పోయాం. ఈ గెలుపు క్రెడిట్ టీమిండియా స్పిన్నర్లదే. నలుగురు స్పిన్నర్లు వరల్డ్ క్లాస్ బౌలర్లు. మేం మా లక్ష్యానికి 25 పరుగులు తక్కువగా చేశాం. అయినా విజయం కోసం ఆఖరి వరకు పోరాడాం. ఫిలిప్స్ మరోసారి అద్భుతమైన క్యాచ్ అందుకున్నాడు. పవర్ ప్లే బ్యాటింగ్‌కు అనుకూలంగా మారింది. రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఆ అవకాశాన్ని క్యాష్ చేసుకున్నారు. రోహిత్ బ్యాటింగ్ అసాధారణం. అద్భుత ప్రదర్శన కొనసాగుతోంది. గ్లేన్ ఫిలిప్స్‌తో కలిసి అతను అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఇంత చిన్న వయసులోనే ఆటను అర్థం చేసుకోవడంతో పాటు ఆరంభంలో టీమిండియాపై ఒత్తిడి తెచ్చాడు. ఈ టోర్నీలో మా జట్టు ఆటతీరు సంతోషాన్నిచ్చింది. మా ప్లేయర్లు అంతా నా పనిని సులువు చేశారు. మేం విభిన్నమైన పిచ్‌లకు అడ్జస్ట్ అయ్యాం. తృటిలో టైటిల్ కోల్పోయినా.. ఇది మాకు గొప్ప టోర్నీ'అని మిచెల్ సాంట్నర్ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 251 పరుగులు చేసింది. మైకేల్ బ్రేస్‌వెల్(40 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 53 నాటౌట్), డారిల్ మిచెల్(101 బంతుల్లో 3 ఫోర్లతో 63) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తి(2/45), కుల్దీప్ యాదవ్(2/40) రెండేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ షమీ(1/74), రవీంద్ర జడేజా(1/30) తలో వికెట్ పడగొట్టారు. అనంతరం భారత్ 49 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 254 పరుగులు చేసి గెలుపొందింది. రోహిత్ శర్మ(83 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లతో) శతకం చేజార్చుకోగా.. శ్రేయస్ అయ్యర్(62 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 48) హాఫ్ సెంచరీ మిస్ చేసుకున్నాడు. కేఎల్ రాహుల్(33 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 34 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. న్యూజిలాండ్ బౌలర్లలో మిచెల్ సాంట్నర్ (2/46), మైకేల్ బ్రేస్‌వెల్(2/28) రెండేసి వికెట్లు తీయగా.. రచిన్ రవీంద్ర, కైల్ జెమీసన్ చెరో వికెట్ పడగొట్టాడు.

## విమర్శకుల నోళ్లూ మూయించిన కుల్దీప్ యాదవ్

టోర్నమెంట్ నాకౌట్ దశల్లో వికెట్లు తీయకపోవడంతో విమర్శలు ఎదుర్కొన టీమిండియా లెఫ్ట్ హ్యాండ్ బౌలర్ కుల్దీప్ యాదవ్.. స్ట్రాంగ్ కౌంటరిచ్చారు. ఈ ఎడమచేతి వాటం మణికట్టు స్పిన్నర్ తన పాత శైలిలో 2025 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో రెచ్చిపోయాడు. టీమిండియాకు అతిపెద్ద వికెట్లలో ఒకదాన్ని అందించాడు. కాగా, దుబాయ్ వేదికగా జరుగుతోన్న ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న న్యూజిలాండ్ జట్టుకు విల్ యంగ్, రచిన్ రవీంద్ర ఓపెనర్లుగా బరిలోకి దిగారు. తొలి వికెట్‌కు అద్భుతమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పడంతో వీరు మంచి ఆరంభం ఇచ్చారు. అయితే, ఇన్నింగ్స్ 11వ ఓవర్లో కుల్దీప్ యాదవ్ కివీస్ ఓపెనర్ రచిన్ రవీంద్రను ఆశ్చర్యపరిచాడు. ఆ ఓవర్ మొదటి డెలివరీలో, కుల్దీప్ ఒక మంచి లెంగ్త్ బంతిని బౌల్ చేశాడు. అది గూగ్లీగా ఉంది. రవీంద్ర ఆ డెలివరీని అర్థం చేసుకోవడంలో విఫలమయ్యాడు. బ్యాట్‌కు రచిన్‌కు మధ్య ఉన్న గ్యాప్ గుండా వెళ్లి ఆఫ్ స్టంప్‌లోకి దూసుకెళ్లింది. దీంతో కుల్దీప్ ఆనందంతో గెంతులేశాడు. టీమిండియాకు 2వ వికెట్‌ను అందించాడు. రవీంద్ర గొప్ప ఫామ్‌లో ఉన్నందున భారత జట్టుకు పెద్ద ముప్పుగా మారేవాడు. కివీస్ బ్యాటర్ గత మూడు మ్యాచ్‌లలో రెండు సెంచరీలు చేశాడు. అతను ఎక్కువసేపు బ్యాటింగ్ చేసి ఉంటే రోహిత్ శర్మ సేనకు ఆటను దూరం చేసేవాడు.



# 'అర్జున్ S/O వైజయంతి' స్ట్రైకింగ్ ఫస్ట్ లుక్ రిలీజ్



నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ #NKR21లో విజయశాంతి IPS ఆఫీసర్ గా పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు భారీ స్థాయిలో నిర్మిస్తునారు.

మహిళా దినోత్సవం సందర్భంగా, NKR21 మేకర్స్ మూవీ ఇంపాక్ట్ ఫుల్ టైటిల్ 'అర్జున్ S/O వైజయంతి' గా రివిల్ చేస్తూ అద్భుతమైన ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ కళ్యాణ్ రామ్, విజయశాంతి పాత్రలని ఇంటెన్స్ డైనమిక్ గా ప్రజెంట్ చేస్తోంది. మండుతున్న జ్వాలల మధ్య దృఢ సంకల్పంతో నడుస్తున్నట్లు కనిపిస్తున్నారు. ఫ్యాక్టరీ లాంటి వాతావరణం, చెల్లాచెదురుగా ఉన్న ఇనుప గొలుసులు ఇంటన్సిటీని పెంచుతున్నాయి.

మ్యాసీవ్ హ్యాండ్ కఫ్స్ పాత్రలను కలుపుతున్నాయి, వారి బాండింగ్ ని అద్భుతంగా ప్రజెంట్ చేశాయి. కళ్యాణ్ రామ్ రా పవర్, కళ్ళలో ఇంటన్సిటీతో అదరగొట్టారు. విజయశాంతి ఖాకీ దుస్తులలో ఆజ్ఞాపిస్తూ కనిపించారు, పోస్టర్ ఫెరోషియస్ వైబ్‌ను మరింత పెంచుతుంది. టైటిల్‌ను "S", "O" అక్షరాలు గొలుసుతో అ నుస ంధానించ బ డి చూపించడం సినిమా థీమ్‌కు సింబాలిక్ గా ప్రజెంట్ చేస్తోంది. టైటిల్, ఫస్ట్ లుక్ అందరినీ ఆకట్టుకున్నాయి. అర్జున్ S/O వైజయంతిలో సాయి మంజ్రేకర్ హీరోయిన్. సోహైల్ ఖాన్ విలన్ పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాకు అద్భుతమైన విజువల్స్‌ను సినిమాటోగ్రాఫర్ రామ్ ప్రసాద్ అందించగా, అజనీష్ లోక్‌నాథ్ సంగీతం సమకూర్చారు. తమ్మిరాజు ఎడిటర్. స్క్రీన్‌ప్లేను శ్రీకాంత్ విస్సా రాశారు.సినిమా ఇప్పటికే టాకీ పార్ట్ పూర్తి చేసుకుంది. మిగిలిన పార్ట్‌లు పూర్తయ్యాక, రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేయడానికి మేకర్స్ సిద్ధంగా ఉన్నారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా హీరోయిన్ శ్రీలీలను సత్కరించిన మెగాస్టార్ చిరంజీవి



ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి తనతో కలిసి పని చేసిన మహిళలకు అలాగే ఇతర మహిళామణులకు తన సోషల్ మీడియా వేదిక పైన శుభాకాంక్షలను తెలియజేశారు. మెగా స్టార్ చిరంజీవి హీరోగా వశిష్ఠ దర్శకత్వంలో యువీ క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'విశ్వంభర' సినిమా ప్రస్తుతం అన్నపూర్ణ సెవెన్ ఏకర్స్‌లో శరవేగంగా చిత్రీకరణను జరుపుకుంటోంది. అదే స్టూడియోలో మరో షూటింగ్‌లో ఉన్న శ్రీలీలకు ఈ విషయం తెలిసి తనెంతగానో అభిమానించే చిరంజీవి గారు సమీపంలో ఉన్నారని తెలుసుకున్న శ్రీలీల విశ్వంభర సెట్స్‌కు వెళ్లి చిరంజీవి గారిని కలిశారు. మహిళా దినోత్సవం సందర్భంగా తనను కలిసిన శ్రీలీలకు శాలువా కప్పి సత్కరించిన దుర్గాదేవి రూపం ముద్రించిన శంఖాన్ని బహుమతిగా బహుకరించారు మెగా స్టార్ చిరంజీవి గారు. మెగాస్టార్ నుంచి వచ్చిన ఈ ప్రత్యేకమైన బహుమతిని అందుకున్న శ్రీలీల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఫొటోలను తన సోషల్ మీడియా అకౌంట్‌లో పోస్ట్ చేశారు.

# మార్చి 21న రిలీజ్ అవుతున్న 'శారీ' చిత్రంపై ఇంజనీరింగ్ స్టూడెంట్స్‌తో ఇంటరాక్ట్ అయిన రామ్‌గోపాల్‌వర్మ

విలక్షణ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ లేటెస్ట్ మూవీ 'శారీ'. ట్యాగ్‌లైన్: 'టూ మచ్ లవ్ కెన్ బి స్కేరీ'. గిరి కృష్ణకమల్ దర్శకత్వంలో, ఆర్జీవి-ఆర్వి ప్రొడక్షన్స్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై ప్రముఖ వ్యాపారవేత్త రవిశంకర్‌వర్మ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా మూవీగా తెలుగు, హిందీ, తమిళ, మరియు మలయాళ భాషల్లో రూపొందిన 'శారీ' చిత్రాన్ని మార్చి 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. సత్య యాదు, ఆరాధ్య దేవి హీరో హీరోయిన్లుగా రూపొందిన ఈ చిత్రాన్ని పలు యదార్థ ఘటనల ఆధారంగా నిర్మించారు. సైకలాజికల్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రంపై ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు రామ్‌గోపాల్ వర్మ. మేడ్చల్‌లోని మల్లారెడ్డి ఇంజనీరింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సైన్స్ కాలేజీలో రామ్‌గోపాల్‌వర్మ, నటులు సత్య, ఆరాధ్య దేవి, నిర్మాత రవిశంకర్‌వర్మ, రాంగోపాల్‌వర్మ సోదరి విజయ పాల్గొన్నారు. ప్రస్తుతం సమాజంలోని సంబంధాలపై సోషల్ మీడియా ప్రభావం ఎంతవరకు ఉంది అనే విషయంపై విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలు సుమారు 2,000 మంది విద్యార్థినీ విద్యార్థులు, కాలేజీ యాజమాన్యం, అధ్యాపకులు పాల్గొన్నారు.



ముందుగా రాంగోపాల్‌వర్మ మాట్లాడుతూ ''భావి భారత నిర్మాతలకు గుడ్ ఈవెనింగ్! మరియు ప్రపంచ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు!! నేను కూడా మీలాగే ఇంజనీరింగ్ స్టూడెంట్‌ని. నిజజీవిత సంఘటనల ఆధారంగా సైకలాజికల్ థ్రిల్లర్‌గా వస్తున్న 'శారీ' మూవీ సోషల్ మీడియా ప్రభావం దాని ద్వారా ప్రమాద భరితంగా జరుగుతున్న కొన్ని అంశాలను ముఖ్య కథాంశంగా తీసుకోవడం జరిగింది. సోషల్ మీడియాలో ఎవరెవరో ముక్కు మొహం తెలియని వాళ్ళతో పరిచయాలు పెంచుకుని, వాళ్ళ బ్యాక్‌గ్రౌండ్‌గానీ, ఫోర్‌గ్రౌండ్ గానీ తెలుసుకోకుండా గుడ్డిగా నమ్మేయడం వల్ల జరిగిన ఎన్నో ప్రమాదాల గురించి, భయంకర సంఘటనల గురించి మనం చాలా చాలా విన్నాం, చూసాం. అలాంటి నిజ జీవిత ఘటన ఆధారంగా తీసిన సినిమా ఈ 'శారీ'. ఈ రోజు సినిమాలోని విషయాలను మీతో పంచుకోవడానికి ఇక్కడకు రావడం జరిగింది'' అన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన కొన్ని ఆసక్తికరమైన ప్రశ్నలకు ఆర్జీవీ ఇచ్చిన సమాధానాలు..

అర్జీవీగారు మీలో వున్న ధైర్యం, భయం అనేది లేకపోవడం వంటి అంశాలు సగం నన్ను హగ్ చేసుకొని ఇస్తారా?

– నేను ఇవ్వను. మగవాళ్ళను హగ్ చేసుకునే వాడిలా కనిపిస్తున్నానా! మీరు పవన్ కళ్యాణ్‌తో సినిమా డైరెక్ట్ చేస్తారా?

– నేను చచ్చాక ఆయనతో డైరెక్ట్ చేస్తాను.

సందీప్ వంగా కాంబినేషన్‌లో మీ సినిమా ఆశించవచ్చా?

– అంటే ఏంటి? నేను హీరోగా అయన డైరెక్ట్ చేయాలా? ఆయన హీరోగా నేను డైరెక్ట్ చేయాలా? ఇద్దరం దర్శకులం అదెలా సాధ్యం కుదరదు. సినిమా వుండదు.

చిత్ర కథానాయకి ఆరాధ్య దేవి మాట్లాడుతూ ''ముందుగా మీ అందరికీ ప్రపంచ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. మీకు నా చీర నచ్చిందా? నాకు హైదరాబాద్ అంటే చాలా ఇష్టం నాకు తెలుగు అంతగా రాదు. అయినా ట్రై చేస్తాను. మీరు మాపై చూపించిన ప్రేమ నాకు నచ్చింది. నేను కేరళ కుట్టిని. కేరళ కుట్టిగా నేను కనిపిస్తున్నానా? (స్టూడెంట్స్ నో అనడంతో) లేదా? అయితే నేను తెలుగు అమ్మాయినే! శారీ చిత్రంతో నేను తొలిసారిగా మీ ముందుకు వచ్చాను. రాముగారు నన్ను 'శారీ' చిత్రంతో మీకు పరిచయం చేసారు. ఈ చిత్రం ద్వారా మీ అందరి ప్రేమాభిమానాలను అందుకుంటానని భావిస్తున్నా'' అన్నారు.

చిత్ర కథానాయకుడు సత్య యాదు మాట్లాడుతూ ''నేను ఢిల్లీకి చెందిన స్టేజి ఆర్టిస్ట్‌ని. ఈ శారీ సినిమా కోసం రాంగోపాల్‌వర్మగారు ప్రకటన ఇచ్చారు. నేను ప్రయత్నం చేశాను. నా అదృష్టం కొద్దీ అయన దృష్టిలో పడ్డాను. ఈరోజు మీ ముందు హీరోగా నిలబడ్డాను. (అమ్మాయిలను ఉద్దేశించి) నేను హీరోగా కనిపిస్తున్నానా? లేక సైకోగా కనిపిస్తున్నానా? (అమ్మాయిలు హీరో...హీరో...హీరో... అని అరిచారు) ఈ సినిమాలో సైకోగా కనిపిస్తాను. కానీ, రియల్ లైఫ్‌లో నేను చాలా మంచివాడ్ని. నిజజీవిత సంఘటనల ఆధారాలతో సైకలాజికల్ థ్రిల్లర్‌గా 'శారీ' చిత్రం వుంటుంది. చిత్రం చాలా బాగా వచ్చింది. మీరందరూ సినిమా చూడాలి. చూస్తారా? (స్టూడెంట్స్ చూస్తాం! చూస్తాం అన్నారు) ఈ నెల 21న నాలుగు భాషల్లో విడుదల అవుతుంది'' అన్నారు.

ఇంతమంది దర్శకులు వుండగా ఆర్జీవీతోనే ఈ సినిమాకు ఎలా శ్రీకారం చుట్టారు అని స్టూడెంట్ అడిగిన ప్రశ్నకు... నిర్మాత రవిశంకర్‌వర్మ సమాధానమిస్తూ ''రామ్ గోపాల్‌వర్మ నా మిత్రుడు. ఆయనతో నా పరిచయం వుంది కాని సినిమా చేస్తానని అనుకోలేదు. ఒకానొక సందర్భంలో ఈ శారీ కథ గురించి అయన నాతో చెప్పడం జరిగింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆయన అనుకున్న కథకు చీరతో ఆరాధ్య కనపడటం, మిగతా నటులను ఎంపిక చేసుకోవడం ఆలా ఈ ప్రాజెక్ట్ సెట్ అయ్యింది. ఓ మంచి సినిమాతో నిర్మాతగా పరిచయం అవుతున్నానని భావించి సినిమా మొదలుపెట్టాము. ఈ సినిమాతో నాకు మంచి గుర్తింపు వస్తుందని భావిస్తున్నాను'' అన్నారు.

రామ్‌గోపాల్‌వర్మ సోదరి విజయగారిని, మీరు అర్జీవిని కొట్టారా? అడిగిన ప్రశ్నకు ''చిన్నప్పటి నుండి రాము ఆలోచనలు విభిన్నంగా ఉండేవి. చిన్నప్పుడు ఏదో తప్పు చేస్తే ఒకసారి కొట్టాను. నన్ను తిరిగి కొట్టలేక కాదు, పైగా కరాటే కూడా నేర్చుకున్నాడు. ఎప్పుడూ ఎవరినీ కొట్టే మనస్తత్వం కాదు రాముది. ప్రతీది చాలా లైట్‌గా తీసుకుంటాడు'' అన్నారు.

లక్కీ లక్ష్మీ వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమం ఆద్యంతం నవ్వులతో, విద్యార్థుల కేరింతల మధ్య ఎంతో సందడిగా జరిగింది.




# ది సస్పెక్ట్ మూవీ పోస్టర్ లాంచ్

ది సస్పెక్ట్ తెలుగు చిత్రం మార్చి 21న ప్రపంచ వ్యాప్తం గా రిలీజ్ కాబోతుంది, ఈ సందర్భం గా ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టరు ను సూపర్ హిట్ డైరెక్టర్ వివిన్ ఆదిత్య చేతుల మీదగా లాంచ్ చేశారు. ఈ సందర్భంగా వి.ఎన్ ఆదిత్య మాట్లాడుతూ అద్భుతమైనటువంటి స్క్రీన్ ప్లే తో సస్పెన్స్ థ్రిల్లర్ మరియు క్రైమ్ మూవీ అయినటువంటి ది సస్పెక్ట్ చిత్రం కచ్చితంగా మంచి హిట్ కొడుతుంది. కొత్త కథతో ఈ సినిమా తెరకెక్కించడం చాలా ఆనందమని కొనియాడారు. క్రైమ్ థ్రిల్లర్ గా రూపొందిన ఈ చిత్రం లో రుషి కిరణ్, శ్వేత, రూప, శివ యాదవ్, రజిత, ఏ కె న్ ప్రసాద్, మృణాల్ తదితరులు నటించారు. ఈ సినిమాకి రాధాకృష్ణ గర్నెపూడి దర్శకత్వం వహించగా టెంపుల్ టౌన్ టాకీస్ బానర్ మీద నిర్మించారు.క్రైమ్ థ్రిల్లర్ లో విభిన్నమైనటువంటి కోణంలో ప్రత్యేక పరిశోధన బృందం ఒక క్రైమ్ ని ఎలా కనుక్కున్నారు అని దర్శకుడు తన ప్రతిభతో అద్భుతంగా తెరకెక్కించారు. కిరణ్ కుమార్ నిర్మాతగా టెంపుల్ టౌన్ టాకీస్ సమర్పణలో రాబోతున్న ది సస్పెక్ట్ చిత్రం ప్రేక్షకులకు కొత్త ఫీల్ ఇస్తుంది అని చిత్ర యూనిట్ తెలియ చేసారు . ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించిన కెమెరామెన్ రాఘవేంద్ర, మ్యూజిక్ డైరెక్టర్ ప్రజ్వల్ క్రిష్, ఎడిటర్ ప్రవీణ్ ప్రతిభ చిత్రంలో కనబడుతుంది. ఈ చిత్రాన్ని ఎస్ కె ఎమ్ ఎల్ మోషన్ పిక్చర్స్ ద్వారా ఆంధ్ర మరియు తెలంగాణలో గ్రాండ్ గా మార్చి 21న విడుదల చేయబోతున్నారు.

# ఛావా'కి తెలుగు ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది

ఛత్రపతి శంభాజీ మహారాజ్ అజేయమైన స్ఫూర్తిని, ధైర్యాన్ని సెలబ్రేట్ చేసుకునే ఎపిక్ బ్లాక్ బస్టర్'ఛావా'. దినేష్ విజన్ మాడ్డాక్ ఫిల్మ్స్ నిర్మించి, లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించిన చావాలో విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో నటించారు. హిందీ వెర్షన్ భారీ బ్లాక్ బస్టర్‌గా నిలిచిన తర్వాత ఈ పవర్ ఫుల్ కథను గీతా ఆర్ట్స్ డిస్ట్రిబ్యూటర్స్ మార్చి 7న తెలుగులో గ్రాండ్ గా రిలీజ్ చేసిన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ తో హౌస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ థాంక్ యూ మీట్ ని నిర్వహించారు.



థాంక్ యూ మీట్ లో నిర్మాత బన్నివాస్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమాని తెలుగులో ఇంత గర్వంగా రిలీజ్ చేయగలిగాను అంటే దానికి కారణం దినేష్ గారు. ఆయన మమ్మల్ని బలంగా నమ్మి ఇచ్చారు. సినిమా బాగుంటే తెలుగు ప్రేక్షకులు ఎప్పుడైనా హిట్ చేస్తారు. అదే నమ్మకంతో ఆయన సినిమా ఇచ్చారు. దినేష్ గారికి థాంక్యూ. మాడ్డాక్ ఫిల్మ్స్ టీం అందరికీ థాంక్ యు. సినిమాలో వినీత్ గారి క్యారెక్టర్ కి చాలా కనెక్ట్ అయ్యాను. క్లైమాక్స్ లో కన్నీళ్ళు వచ్చాయి. ఒక చరిత్రని సినిమాగా తీయడం అంత ఈజీ కాదు. అలాంటి ఒక కొత్త చరిత్రని ఇంత గొప్ప సినిమాగా ప్రేక్షకులకు ముందుకు తీసుకొచ్చిన డైరెక్టర్ లక్ష్మణ్ గారికి ధన్యవాదాలు. ఈరోజు మనం ఇంత స్వేచ్ఛని స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తున్నామంటే కారణం ఆ రోజు శంభాజీ మహారాజ్ లాంటి మహావీరులు త్యాగమే ఫలితమే. ఒక మంచి సినిమాని తెలుగులోకి తీసుకురావాలనే తపనతో ఈ సినిమా చేశాం. మా టీం అంతా చాలా హార్డ్ వర్క్ చేసింది. ఇది మంచి సినిమా. పిల్లలకు చూపించాల్సిన సినిమా. ఈ జనరేషన్ లో ఫ్రీడమ్ వాల్యూ తెలియాలంటే తల్లిదండ్రులు ఇలాంటి సినిమాలను పిల్లలు చూపించాలని కోరుకుంటున్నాను. ఛావా కేవలం సినిమా మాత్రమే కాదు.. గ్రేట్ ఎమోషన్. రెహ్మాన్ గారికి థాంక్. నాలుగు రోజుల్లో ఆయన పాటలని పూర్తి చేశారు. ఆయన ఎంత బిజీగా ఉంటారో మనకి తెలుసు. సినిమాపై ప్రేమతో మాకు చేసిచ్చారు. ఈ సినిమాకి పని చేసిన అందరికీ పేరుపేరు ధన్యవాదాలు. సినిమాకి అద్భుతమైన స్పందన వస్తుంది. తప్పకుండా ఈ సినిమా మీ పిల్లలని తీసుకెళ్ళండి. గొప్ప ఎమోషన్ తో బయటికి వస్తారు' అన్నారు.

వినీత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ..ఈ సినిమాని సపోర్ట్ చేస్తున్న అందరికీ థాంక్యూ సో మచ్. తెలుగు ప్రేక్షకులకు సినిమాపై ఉన్న ప్రేమ చాలా ప్రత్యేకం. ఇక్కడ ప్రేక్షకులు సినిమాల్ని స్టార్స్ ని సపోర్ట్ చేస్తున్న విధానం అద్భుతం. ఈ సినిమాని తెలుగు రిలీజ్ చేసిన గీత ఆర్ట్స్ కి, బన్నీవాస్ గారికి థాంక్ యూ. ఈ సినిమాలో నా పాత్రకు వస్తున్న ఆదరణ చాలా ఆనందాన్ని ఇస్తోంది. తెలుగు లో నాకు వాయిస్ ఇచ్చిన ఫణి వంశీ గారికి థాంక్. చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ సినిమాకి పని చేసిన అందరికీ పేరుపేరునా థాంక్ యూఅన్నారు.

మాడ్డాక్ CFO దివ్యాంశ్ గోయల్ మాట్లాడుతూ.. సినిమాని ఇంత గొప్పగా ఆదరిస్తున్న తెలుగు ఆడియన్స్ కి థాంక్ యు, ఈసినిమాపై ప్రేక్షకులు చూపిస్తున్న ప్రేమ మర్చిపోలేము'అన్నారు.

తెలుగు డైలాగ్ రైటర్ సామ్రాట్ మాట్లాడుతూ.. ఈ సినిమాని ఒక బాధ్యతగా తీసుకున్నాము . మన చరిత్రని సనాతన ధర్మాన్ని అందరికీ తెలియజేయాలని ఒక రెస్పాన్స్ బుల్ గా ఈ సినిమా చేశాం. మనందరం ఇలాంటి సినిమాలు ఎంత బాగా ఆదరిస్తే ఇలాంటి సినిమాలు మరిన్ని వస్తాయి. బన్నీవాస్ గారికి అందరికీ థాంక్యూ

తెలుగు డబ్బింగ్ డైరెక్టర్ రాఘవ మాట్లాడుతూ.. ఈ సినిమాకి అందరూ ప్రాణం పెట్టి పని చేశారు. ఈ సినిమాని ఒక సినిమాలా కాకుండా ఒక ఎమోషన్ గా ఫీల్ అయ్యారు. నాలుగు రోజుల్లో డే అండ్ నైట్ కష్టపడి డబ్బింగ్ ని అద్భుతమైన క్వాలిటీతో పూర్తి చేశారు. ఈ అవకాశం ఇచ్చిన నిర్మాత బన్నీ వాసు గారికి థాంక్యూ'అన్నారు.

లిరిక్ రైటర్ శ్రీమణి మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. బన్నీ వాసు గారికి థాంక్యూ . ఈ సినిమా గురించి చెప్పినప్పుడు చాలా సర్ ప్రైజ్ అయ్యాను. ఈ ఆల్బమ్ అంతా విన్నాక షాక్ నిపించింది. రెహమాన్ గారికి రాయాలనేది నా కల. అలాంటి డ్రీమ్ లో ఒక అడుగు ముందుకేసే అవకాశం ఈ సినిమా ద్వారా లభించింది. ఇలాంటి సినిమాకి సాహిత్యం రాయడం అంత తేలిక కాదు.

హిందీలో రాసిన రైటర్స్ కి థాంక్యూ. ఏ భాషలోకి అనువదించినా కూడా ఆ రైటర్ కి ఈజీగా భావం అర్థమయ్యేలా రాశారు. ఇందులోని ప్రతి లైన్ కథలోని ఆర్ద్రత నుంచి వచ్చినదే. ఈ సినిమా నా కెరీర్లో మరో మైల్ స్టోన్. ఇంత మంచి సాహిత్య విలువలు ఉన్న సినిమాలో పాటలు రాసే అవకాశం ఇచ్చిన బన్నీ వాసు గారికి రెహమాన్ గారికి అందరికీ థాంక్యూ సో మచ్. ఇది మనందరి సినిమా. అందరూ చూసి మమ్మల్ని ఆశీర్వదించండి'అన్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southinditimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756